ప్రజాశక్తి

శుక్రవారం 16 జూన్ 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు,చిత్రంలో ఎంఎల్ఎ మల్లాది విష్ణు తదితరులు

కౌలు రైతులకు సకాలంలో రుణాలు

బ్యాంకర్లకు కలెక్టర్ డిల్లీరావు సూచన

ప్రజాశక్తి - విజయవాడ : ఖరీఫ్‌కు రైతులు సమాయత్తం అవుతున్నందున పంట వేసే సమయంలోనే కౌలు రైతులకు రుణాలను అందించి సహకరించాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు బ్యాంకర్లను కోరారు. నగరంలోని కలెక్టర్ విడిది కార్యాలయంలో సోమవారం కలెక్టర్ డిల్లీరావు అధ్యక్షతన జిల్లా స్థాయి సంప్రదింపుల కమిటీ (డిస్ట్రిక్ట్ కన్సల్టెటివ్ కమిటీ - డిసిసి), జిల్లా స్థాయి సమీక్షా సమావేశం (డిఎల్ఆర్‌సి) బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లావ్యాప్తంగా ఉన్న బ్యాంకులకు నిర్దేశించిన రుణ లక్ష్యాలను, ఇప్పటి వరకు సాధించిన ప్రగతిని ఆయా బ్యాంకుల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులకు బ్యాంకర్లు విరివిగా రుణాలను అందించి సహకరిస్తున్నారని, ఇదే స్ఫూర్తిని ఈ ఏడాదీ కొనసాగించాలని కోరారు. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి, స్వయం సహాయ సంఘాలకు నిర్దేశించిన లక్ష్యాల మేరకు సకాలంలో రుణాలను అందించి సహకరించాలని కోరారు. రుణ లక్ష్యాల మంజూరును నూరు శాతం సాధించి జిల్లా ప్రగతికి బ్యాంకర్లు తమ సహకారం అందించాలని కోరారు. జిల్లాలో 40 వేల మంది కౌలుదారుల రైతులు ఉన్నట్లు అంచనా వేశారని, వారికి బ్యాంకర్లు నిర్దేశించిన రుణాలను అందించాలని కోరారు. అధికారులకు కూడా కౌలుదారు రైతులకు సంబంధించిన సమాచారాన్ని ముందుగా అందించాలన్నారు. ప్రభుత్వం ఇచ్చే రుణం పంట పైనే గాని భూమిపై కాదనే విషయాన్ని భూ యజమానులకు తెలిపి ఒప్పించాలన్నారు. చిరువ్యాపారులకు ఆర్థిక సాయం అందించే జగనన్న తోడు పథకంలో లబ్ధిదారులకు విరివిగా రుణాలను అందించాలని కోరారు. స్వయం సహాయక సంఘాల సభ్యులతోపాటు ఫుట్‌పాత్‌లపై వ్యాపారం నిర్వహించుకునే చిరువ్యాపారులకూ లబ్ధి చేకూరేలా

(మిగతా 6లో)

శ్రీశ్రీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పిస్తున్న కవులు, రచయితలు

యువతరానికి దారీ దీపం శ్రీశ్రీ

40వ వర్ధంతిలో కవులు, రచయితల నివాళి

ప్రజాశక్తి - విజయవాడ : మహాకవి శ్రీశ్రీ 40వ వర్ధంతిని పురస్కరించుకుని పలువురు రచయితలు, సాహిత్య కళా సంఘాల ఆధ్వర్యంలో గురువారం స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రం ఆవరణలో ఉన్న ఆయన విగ్రహం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతరానికి నిరంతర దారీ దీపం శ్రీశ్రీ అని, తెలుగు కవిత్వం పరిశీలిస్తే మూడు కెరటాలు ఆయా కాలాలలోని యువతరానికి జవజీవాలు ఇచ్చాయనే విషయం అర్థం అవుతుందని అన్నారు. భావ కవిత్వం ఆధునిక కవిత్వం, విప్లవ కవిత్వం అని, వీటిలో గురజాడ, రాయప్రోలు, దేవులపల్లి మొదటి రెండిటికీ నాయకత్వం వహిస్తే శ్రీశ్రీ చివరి రెండు ప్రక్రియల్లో ఆధిపత్యం వహించి దాదాపుగా అర్థ శతాబ్దికి పైగా యువతకు ఆరాధ్య దైవం అయ్యాడని గుర్తు చేశారు. "నేను సైతం ప్రపంచాగ్నికి సమిధనొక్కటి" అంటూ ప్రాచీన కవిత్వంపై జయభేరి మోగించి, "ఎముకలు కుళ్ళిన వయస్సు మళ్ళిన సోమరులారా రారండి" అంటూ యువశక్తికి

(మిగతా 6లో)

టిడ్కో గృహాల పంపిణీకి నేడు సీఎం శ్రీకారం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

ఎట్టకేలకు గుడివాడ ప్రాంతంలోని టిడ్కో లబ్ధిదారుల సొంతింటి కల సాకారం కానుంది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న టిడ్కో గృహాల పంపిణీ శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కానుంది. రాష్ట్రంలో పీఎంఏవై-నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం ద్వారా జి ప్లస్ 3 విధానంలో షేర్ వాల్ టెక్నాలజీతో 2,62,216 ఇళ్లను నిర్మిస్తున్నారు. దీనిలో భాగంగా కష్ణాజిల్లాలో 13,712 గృహాలు నిర్మిస్తున్నారు. వీటిలో ఒక్క గుడివాడ మండలం మల్లాయపాలెంలోని వైయస్సార్ జగనన్న నగర్లోనే 8,912 ఇళ్లు నిర్మించి రాష్ట్రంలోనే అతిపెద్ద టిడ్కో లేఅవుట్ గా రూపుదిద్దుకుంది. ఈనెల 16న సిఎం జగన్ ఈ టిడ్కో గహాలను లాంఛనంగా ప్రారంభించి లబ్ధిదారులకు అందజేయనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రాజాబాబు నేతత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసింది. ఓ పెద్ద కాలనీగా ఏర్పడుతున్న ఈ గుడివాడ వైయస్సార్ జగనన్న నగర్‌ను 77.46 ఎకరాల్లో రూ.720.28 కోట్ల వ్యయంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించింది. దీనిలో కేంద్ర ప్రభుత్వ వాటా రూ.133.68 కోట్లు కాగా, రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.289.94 కోట్లు. లబ్ధిదారుని వాటా బ్యాంకు రుణంతో కలిపి మరో రూ.296.66 కోట్లు ఉన్నాయి. ఇక్కడ తొలి విడతలో 3,296

గుడివాడలో ఏర్పాట్లు పూర్తి

గహాలు, రెండో విడతలో 5,616 గహాలు నిర్మించారు. వీటిలో 300 చదరపు అడుగులవి 1584 గహాలు, 365 చదరపు అడుగులవి 992 గహాలు, 430 చదరపు అడుగులవి 6336 గహాలు ఉన్నాయి. 300 చదరపు అడుగుల ప్లాట్ విలువ రూ.6.50 లక్షలకుగాను కేంద్ర ప్రభుత్వం రూ.1.50 లక్షలు సమకూరుస్తుండగా, మిగిలిన మొత్తం రూ.5.05 లక్షలు రాష్ట్ర ప్రభుత్వమే సబ్సిడీగా ఇస్తోంది. లబ్ధిదారుడు ముందుగా చెల్లించాల్సిన వాటాను రూ.500 నుండి కేవలం ఒక రూపాయికే ప్రభుత్వం ఇస్తోంది. అలాగే 365 చదరపు అడుగుల ప్లాట్ విలువ రూ.7.55 లక్షలకుగాను కేంద్ర ప్రభుత్వం రూ.1.50 లక్షలు సమకూరుస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం రూ.2.65 లక్షలు సబ్సిడీగా అందజేస్తోంది. మిగిలిన రూ.3.15 లక్షలు వాయిదాల రూపంలో బ్యాంకు రుణం ద్వారా తీర్చేందుకు అవకాశం కల్పించింది. ముందుగా చెల్లించాల్సిన వాటాను రూ.50 వేల నుంచి రూ.25 వేలకు ప్రభుత్వం తగ్గించింది. అలాగే 430 చదరపు అడుగుల ఫ్లాట్ విలువ రూ.8.55 లక్షలకుగాను కేంద్ర ప్రభుత్వం రూ.1.50 లక్షలు సమకూరుస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం రూ.2.90 లక్షలు సబ్సిడీ రూపంలో ఇస్తోంది. మిగిలిన రూ.3.65 లక్షలను వాయిదాల రూపంలో బ్యాంకు రుణం ద్వారా చెల్లించే అవకాశం ప్రభుత్వం కల్పించింది. లబ్ధిదారుడు ముందుగా చెల్లించాల్సిన వాటాను లక్ష రూపాయల నుంచి రూ.50 వేలకు ప్రభుత్వం తగ్గించింది. రాష్ట్ర ప్రభుత్వం అన్ని చదరపు

(మిగతా 6లో)

సిఎం పర్యటన ఇలా

శుక్రవారం ఉదయం 9.10 గంటలకు గంటలకు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి తాడేపల్లి నుండి హెలీకాప్టర్‌లో బయలుదేరతారు. 9.35 గంటలకు గుడివాడ మండలం మల్లాయిపాలెంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్ద దిగుతారు. 12.35 వరకు వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉదయం 10.50 నుంచి 11.05 గంటల వరకు జరిగే సభలో ప్రసంగిస్తారు.

ఎన్‌టిఆర్ జిల్లాకు ఉపాధి హామీ పనుల్లో అగ్రస్థానం

నీటి యాజమాన్య సంస్థ పీడీ జె.సునీతకు కలెక్టర్ అభినందన

ప్రజాశక్తి - విజయవాడ : గ్రామీణ ఉపాధి చట్టాన్ని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు చక్కని ప్రణాళికతో అమలు చేసి జిల్లాను అగ్రస్థానంలో నిలిపారు. ఉపాధి హామీ అమలులో జిల్లాను అగ్రస్థానానికి తీసుకెళ్లినట్లు ప్రభుత్వం విడుదల చేసిన ఒక నివేదికలో వెల్లడైంది. గ్రామాల్లో ఎటువంటి పనులు చేపట్టాలి, చేపట్టిన పనులు పూర్తి చేయడంతోపాటు పూర్తయిన తర్వాత దాని ఫలితాలు గ్రామ ప్రజలకు అందించడమే లక్ష్యంగా కలెక్టర్ కషి చేశారు. గణాంకాలు కూడా ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. జిల్లాలో జరిగిన ఉపాధి హామీ పనులు ఇతర జిల్లాలకు ఒక రోల్ మోడల్‌గా నిలుస్తాయి. ఉపాధి హామీ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం, సమీక్షలు నిర్వహించడంతో సహా క్షేత్రస్థాయిలో కలెక్టర్ పర్యటన కూడా ఉపాధి హామీ పనుల్లో వేగం పెంచింది. జిల్లాలో అధికారులు కూడా కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా పనిచేయడం వల్ల 26 జిల్లాలు కలిగిన ఆంధ్రప్రదేశ్లో ఎన్టీఆర్ జిల్లా అగ్రస్థానంలో నిలిచిందని చెప్పక తప్పదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నివేదికలో జిల్లాను అగ్రస్థానంలో నిలిపిన గణాంకాలు ఇలా ఉన్నాయి. ఉపాధి హామీ ద్వారా జిల్లాలో కూలీలకు 72 లక్షల పనిదినాలను కల్పించాలన్నది లక్ష్యం. ఇప్పటివరకు 32.22 లక్షల పనిదినాలు కల్పించి సరాసరి రోజుకు 255 రూపాయలు వేతనం అందించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో పనులను ప్రణాళికాబద్ధంగా క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి చేపట్టాల్సిన పని గుర్తించడంతో సహా ఆ పని ఎన్ని రోజులలో పూర్తి కావాలో కూడా ముందుగా నిర్దేశించుకున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా చెప్పారు. ప్రధానంగా మైనర్ ఇరిగేషన్, డొంక రోడ్లు, పంట బోదెలు,

ఉపాధి పనులను పర్యవేక్షిస్తున్న జె.సునీత

కందకాలు తవ్వటం వంటి పనులు గ్రామీణులకు ఎక్కువ ఉపయోగకరమని క్షేత్రస్థాయి పర్యటన ద్వారా కలెక్టర్ గ్రహించారు. ఇదే క్రమంలో క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా చేపట్టిన పనులు నాణ్యత, అధికారుల పనితీరు, కార్మికుల భద్రత వంటి అంశాలపై నిత్యం సమీక్షించారు. మహిళలకు అవసరమైన సదుపాయాలతో పాటు ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రాథమిక వైద్యానికి అవసరమైన మందులు, కార్మికులకు డీహైడ్రేషన్ తగలకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు వంటివి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. క్షేత్రస్థాయి అధికారులు కూడా కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా పనిచేయడంతో ఈ ఘనత సాధ్యమైందని కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ జె.సునీతను, సిబ్బందిని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

'ఆణిముత్యాలు'కు నగదు పురస్కారాలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: స్థానిక 37వ డివిజన్ గాంధీజీ మున్సిపల్ హైస్కూల్ నందు గురువారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని పశ్చిమ నియోజకవర్గంలో 10వ తరగతి మరియు ఇంటర్ మీడియట్ ఫలితాలలో అత్యధిక ప్రతిభ చూపిన విద్యార్థులకు గురువారం ప్రోత్సాహం కింద సన్మానించి నగదు పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ వైసిపి పాలనలో స్కూలు తెరిచిన మొదటి రోజే పిల్లలకు పాఠ్య పుస్తకాలు అందించడం జరుగుతుందన్నారు. పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులను ప్రోత్సహించడానికి జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి,, ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్ బండి పుణ్యశీల, ఎన్టీఆర్ జిల్లా వక్ఫ్ బోర్డ్ అధ్యక్షులు గౌస్ మొహిద్దీన్, స్థానిక కార్పొరేటర్ మండేపూడి చటర్జీ, 45 డివిజన్ కార్పొరేటర్ మాధురి లావణ్య, గాంధీజి మున్సిపల్ హైస్కూల్ ప్రిన్సిపాల్ నీరజ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మైలవరం:** పేదల బిడ్డలను మరింత ప్రోత్సహించడానికి సిఎం జగన్ ఆణిముత్యాలు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదుతో పాటు మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లు ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎస్.తిరుపతిరావు, ఎంపీపీ ఇస్లావతు ప్రసన్నరాణి, ఎఎంసి ఛైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు జొన్నలగడ్డ గంగాధరరావు, మైలవరం సర్పంచ్ గరికపాటి మంజుభార్గవి, పొందుగల సర్పంచ్ గుగులోతు కోటమ్మ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ:** ప్రతిభావంతమైన విద్యార్థులే జగనన్న ఆణిముత్యాలు అని నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్‌రావు పేర్కొన్నారు. గురువారం నందిగామ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గస్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన ఐదుగురు విద్యార్థులకు, కళాశాలల్లో ఉత్తమ మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులకు రూ.1.10 లక్షల విలువైన ప్రోత్సాహకాలను అందజేశారు. పదో తరగతి టాపర్లకు మొదటి బహుమతిగా రూ.15 వేలు, రెండో బహుమతిగా రూ.10 వేలు, మూడో బహుమతిగా రూ.5 వేలు, ఇంటర్మీడియట్‌లో టాపర్లకు రూ.15 వేలు చొప్పున నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసిలు గాదెల వెంకటేశ్వరరావు(బాబు), అమర్లపూడి కీర్తి సౌజన్య, ఎంపీపీ అరిగెల సుందరమ్మ, ఎంఈఓ బాలాజీ నాయక్, ఎమ్మార్వో నరసింహారావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, నాయకులు చింతా రవీంద్ర, యార్లగడ్డ సత్యనారాయణ ప్రసాద్, గుడివాడ సాంబశివరావు, యాకుబ్ అలీ, ప్రధానోపాధ్యాయులు సిహెచ్ విజయలక్ష్మి, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ ఓర్సు భవాని, బెజవాడ సౌజన్య తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** పట్టణంలోని అద్దాల బజార్ కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో విద్యార్థులను ఎమ్మెల్యే సామినేని ఉదయభాను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, జిల్లా విద్యాశాఖ అధికారి సి వి రేణుక, ఎంపీపీ మార్కపుడి గాంధీ, జగ్గయ్యపేట ఎంఈఓ రవీందర్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ తుమ్మల ప్రభాకర్, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ ముత్తినేని విజయ శేఖర్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తిరువూరు:** ప్రభుత్వ పాఠశాలల్లో 10త తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు పథకం ద్వారా ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి నగదు బహుమతులు అందజేశారు. తిరువూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో తిరువూరు, విస్సన్నపేట, గంపలగూడెం, ఎ. కొండూరు మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను గురువారం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ప్రసన్న లక్ష్మీ, ఎఎంసి ఛైర్మన్ శీలం నాగ నర్సిరెడ్డి, జడ్పీటీసీలు యరమల రామ చంద్రారెడ్డి, భూక్యా గనియా, భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, కోట శామ్యూల్, నగర పంచాయతీ ఛైర్ పర్సన్ గత్తం కస్తూరి బాయి, వైస్ ఛైర్మన్ వెలుగోటి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వన్‌టౌన్‌లో...



మైలవరంలో...

తిరువూరులో...

విశ్రాంత ఆర్మీ ఉద్యోగి అదృశ్యం

ప్రజాశక్తి-భవానీపురం: విశ్రాంత ఆర్మీ ఉద్యోగి అదృశ్యమైన సంఘటనపై భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో గురువారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు భవానీపురం, 313, సిద్ధి అపార్ట్‌మెంట్‌లో మచ్చ వెంకట రమేష్‌బాబు తన తండ్రి మచ్చ కృష్ణారావుతో కలిసి నివాసం వుంటున్నారు. కష్ణారావు ఎక్స్ ఆర్మీలో పనిచేసి విశ్రాంతి తీసుకుంటున్నారు. అయితే కృష్ణారావు ప్రతినెల మిలిటరీ క్యాంటీన్ (కొత్త గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర)కి వెళ్లి సరుకులు తీసుకుని వస్తుంటారు. ఆయనకి కొంతకాలంగా మానసిక పరిస్థితి బాగోలేదు. ఈ నేపథ్యంలో ఈ నెల 10వ తేదీ ఉదయం 11 గంటలకు కుమార్తె హాసిని తన తండ్రి కృష్ణారావుని స్వాతి సెంటర్ దగ్గర దింపింది. రాత్రి పది గంటలైనా ఆయన ఇంటికి తిరిగి చేరుకోలేదు. ఆచూకీ లభించకపోవటంతో భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో రమేష్‌బాబు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీమహాలక్ష్మీ అమ్మవార్ల దేవస్థానం కమిటీ కోశాధికారి, ప్రముఖ న్యాయవాది పిళ్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. పలువురు ప్రముఖులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గూడేల రామకష్ణ (ఆర్కె), పోతిన శ్రీనివాసరావు, గూడేల శ్రీను, తమ్మిన శ్రీనివాసరావు (గురుస్వామి), పోట్నూరి సింహాచలం, రాయిన గురునాథం, బాయన వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ఎండ తీవ్రతకు అల్లాడుతున్న ప్రజలు

ప్రజాశక్తి-వత్సవాయి: గత వారం రోజుల నుండి భానుడి ప్రతాపానికి ప్రజలు అల్లాడుతున్నారు. ఎండ తీవ్రతకు తోడు వడగాలులు వీస్తుండటంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉదయం 8 గంటల నుండి ఎండ తీవ్రతతో వెచ్చటి వేడిగాలులు వీస్తుండటంతో వృద్ధులు, మహిళలు, చిన్నారులు అల్లాడిపోతున్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావడంలేదు. దీంతో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జనసంచారం లేక రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. మధ్యాహ్న సమయంలో వత్సవాయి, మాక్కపేట, లింగాల, జగ్గయ్యపేట, చిల్లకల్లు, పెనుగంచిప్రోలు తదితర గ్రామాల్లో ప్రజలు బయటకు రావడానికి జంకుతున్నారు. ఎండ తీవ్రతను తట్టుకోలేక చల్లటి పానీయాలు, నిమ్మరసం, మంచినీరు, కొబ్బరి నీళ్ళు, తాటి ముంజల వాడకం పెరిగింది. ఎండ వేడిమికి తోడు అప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజలు ఇళ్లల్లో ఉండలేక ఉక్కపోతతో అల్లాడుతున్నారు. వాతావరణం ఎప్పుడు చల్లబడుతాందా అని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

ప్రజల మనిషి తంగిరాల : ఉమా

ప్రజాశక్తి-కంచికచర్ల: నందిగామ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయటమే కాక, అన్ని వర్గాల ప్రజల పక్షాన నిలిచిన మాజీ ఎమ్మెల్యే తంగిరాల ప్రభాకరరావు ప్రజల హదయాల్లో మరణం లేని మహానేత అని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కొనియాడారు. నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల ప్రభాకరరావు 9వ వర్థంతిని గురువారం కంచికచర్ల మండలంలో ఘనంగా నిర్వహించారు. పరిటాల గ్రామంలో తంగిరాల ప్రభాకరరావు విగ్రహానికి ఆయన కుమార్తె మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, దేవినేని ఉమా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేవినేని ఉమ మాట్లాడుతూ పేద దళిత కుటుంబంలో పుట్టిన తంగిరాల ఉన్నత చదువులు చదివి న్యాయవాద వత్తిలో న్యాయం కోసం పనిచేసి అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందాడన్నారు. టిడిపి ఆవిర్భావం నుంచి క్రియాశీలకంగా ఉంటూ ఎంపిపి గా, జడ్పీటీసీ గా అనేక అభివద్ధి పనులు చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు, మాజీ ఎంపిటిసి మాగంటి పుల్లారావు, మాజీ సర్పంచ్ మాగంటి బాబు, తంగిరాల పద్మ పాల్గొన్నారు. అనంతరం స్థానిక టిడిపి కార్యాలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వేమా వెంకట్రావు, అల్లడి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

నూతన స్టాండింగ్ కమిటీ ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగరపాలక సంస్థ నూతన స్టాండింగ్ కమిటీ (స్థాయి సంఘం) ఏర్పాటు కోసం అర్హత కల్గిన వ్యక్తుల నుంచి (కార్పొరేటర్లు) దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు విఎంసి సెక్రటరీ కె వసంతలక్ష్మీ తెలిపారు. ఈమేరకు ఆమె బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ...ఈ ఏడాది 2023 సంవత్సరానికి నూతన స్టాండింగ్ కమిటీని ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ప్రస్తుతం ఉన్న కమిటీ సభ్యుల పదవి కాలం ఈ నెల 28 తో ముగుస్తుందన్నారు. మునిసిపల్ చట్టం ప్రకారం సభ్యుల ఎన్నిక కోసం వచ్చే నెల 5న పోలింగ్ ఉంటుందన్నారు. ఆ రోజు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోలింగ్ విఎంసి కౌన్సిల్ హాలులో నిర్వహించబడుతుందన్నారు. పోలింగ్ అనంతరం ఆదే రోజు కౌన్సిల్ హాలులో మధ్యాహ్నం 3 గంటల తరువాత కౌంటింగ్ ఉంటుందన్నారు. ఓటర్ల జాబితాను ఈనెల 20 వెల్లడించడం జరుగుతుందన్నారు. ఆదే రోజు ఎలక్షన్ నోటీసును కూడా విడుదల చేస్తారన్నారు. అలాగే అభ్యర్థుల నుంచి ఈ నెల 20 నుంచి 27 వరకు నామినేషన్లను నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ (జనరల్) -ఎసిజి స్వీకరిస్తారు. అలాగే ఈ నెల 27న స్వీకరించిన నామినేషన్లను వెల్లడిస్తారు. ఈ నెల 28న నామినేషన్లను పరిశీలించి, అదే రోజున అర్హులయిన వారి ఫైనల్ లిస్ట్‌ను విడుదల చేస్తారు. వచ్చే నెల 1న మధ్యాహ్నం 3 గంటలలోపు నామినేషన్లను ఉపసంహారణ, అనంతరం ఎవరయితే పోటీలో ఉంటారో వారిజాబితాను వెల్లడిస్తారు. ఈ ఎన్నికలను నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ (జనరల్)ఎం శ్యామల నిర్వహిస్తారని విఎంసి సెక్రటరీ తెలిపారు.

బంగారం, నగదు చోరీ

ప్రజాశక్తి-భవానీపురం

ఇంటికి తాళం వేసి వాకింగ్‌కి వెళ్లి వచ్చేలోపు తాళం పగులకొట్టి ఇంట్లోని బంగారు ఆభరణలతో పాటు లక్ష నగదు దోపిడీకి గురైన సంఘటనపై భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో గురువారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పొన్నగంటి తార, శివన్నారాయణ గొల్లపూడిలో నివాసం ఉంటున్నారు. ప్రస్తుతం ఇంట్లో పొన్నగంటి తార ఒక్కరే ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 14వ తేదీ సాయంత్రం ఏడు గంటల సమయంలో ఇంటికి తాళం వేసుకొని తార వాకింగ్‌కి వెళ్లింది. తిరిగి 8.20 నిమిషాలకు ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళం పగలగొట్టి ఉంది. బీరువాలోని సుమారుగా 59 గ్రాముల బంగారు ఆభరణాలు, లక్ష నగదు కనబడకపోవడంతో భవానీపురం పోలీసులకు ఆమె ఫిర్యాదు చేసింది.

కారు ఢీకొని మహిళ మృతి

ప్రజాశక్తి-భవానీపురం: గుర్తుతెలియని కారు ఢీకొని ఓ మహిళ మృతిచెందిన సంఘటనపై భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో గురువారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు విజయవాడ రూరల్ గొల్లపూడిలో రాజు తన తల్లి శాంతమ్మ (49) తో కలిసి నివాసం వుంటున్నారు. ఈ నెల 14వ తేదీ రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో శాంతమ్మ రోజు లాగానే ఆంధ్ర హాస్పిటల్ దగ్గరలో గల బేలీఫ్ రెస్టారెంట్ ఎదురుగా ఉన్న షాప్ దగ్గరికి అడుక్కోవడానికి వెళ్లింది, రాత్రి సుమారు 9.40 గంటల సమయంలో ఇబ్రహీంపట్నం నుండి విజయవాడ వైపు వెళు న్న వైట్ కలర్ కారు శాంతమ్మను గుద్ది వెళ్లిపోయింది. దీనిపై భవానీపురం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న ప్రముఖులు

ప్రజాశక్తి-వన్‌టౌన్

ఇంద్రకీలాద్రి దుర్గమ్మను ప్రముఖ భారత క్రికెటర్ కె.శ్రీకర్ భరత్, రాష్ట్ర మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ (ఎంఏయుడి) శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై. శ్రీలక్ష్మి గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

దుర్గగుడి నిర్వహణలో ఉన్న పోరంకి వేద పాఠశాలను గురువారం ఇఒ దర్భముళ్ల భ్రమరాంబ సందర్శించారు. ఈ సందర్భంగా వేద పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న వేద విద్య, వసతులు మొదలగు ఏర్పాట్లు గురించి పరిశీలించారు. పాఠశాల మరలా తెరిచేలోపు పనులు పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో ఉప కార్యనిర్వాహణాధికారి పి.గురుప్రసాద్, వేద పాఠశాల ప్రధానోపాధ్యాయులు షణ్ముఖ శాస్త్రి, కార్యనిర్వాహక ఇంజినీర్ ఎల్.రమాదేవి పాల్గొన్నారు.

పేదలకు నాణ్యమైన విద్యే ప్రభుత్వ ధ్యేయం : వంశీ

ప్రజాశక్తి-గన్నవరం

పేదలకు నాణ్యమైన, ప్రపంచస్థాయితో కూడిన విద్యను అందించటమే రాష్ట్రప్రభుత్వ లక్ష్యమని గన్నవరం శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ అన్నారు. గన్నవరం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గన్నవరం ఎంపిపి అనగాని రవి అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ స్థాయి 'జగనన్న ఆణిముత్యాలు' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యకు ఎలాంటి తరతమ బేధాలనైనా సరిచేయగలిగే స్థాయి ఉన్నదన్నారు. విద్యను అభ్యశించడానికి ఏవిధమైన కారణాలు కూడా అడ్డంకి కాబోవన్నారు. అత్యుత్తమ విద్యను అభ్యశించడం ద్వారా ఎవరైనా ఉన్నత స్థానాలకు ఎదగవచ్చునన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నాడు-నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలను మార్చివేశారన్నారు. ఇంగ్లీష్ మాధ్యమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా విద్యను అందిస్తున్నారన్నారు. జగనన్న విద్యాకానుక ద్వారా విద్యార్థులకు అవసరమైన అన్ని వస్తువులను కిట్ రూపంలో అందిస్తున్నారని, ఆయనే స్వయంగా తయారుచేసిన మెనూ ద్వారా పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నారన్నారు. విద్యారుథల తల్లుల ఖాతాలకు అమ్మ ఒడి ద్వారా నగదు బదిలీ చేస్తున్నారని తెలిపారు. పదో తరగతి పరీక్షల్లో నియోజకవర్గ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, నున్న విద్యార్థి బెజవాడ శ్రీరామ్ (577 మార్కులు)కు రూ.15 వేలు, ద్వితీయ స్థానం దక్కించుకున్న గన్నవరం బాలికోన్నత పాఠశాల విద్యార్థిని రెడ్డి పూజిత (575 మార్కులు) కు రూ.10 వేలు, తృతీయ స్థానం పొందిన జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, నున్న విద్యార్థి మహమ్మద్ సాయి సమీర్ (572 మార్కులు)కు రూ.5 వేలు, ఇంటర్మీడియట్ ఎం.పీ.సీ, బై.పీ.సీ గ్రూపులలో ప్రథమ స్థానం సాధించిన వీరపనేనిగూడెం గురుకుల పాఠశాల విద్యార్థులు రమ్య, రేవతిలకు ఒక్కొక్కరికి రూ.15 వేలు నగదు ప్రోత్సాహకాన్ని, మొమెంటో, మెడల్‌ను అందించారు. ఆయా విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రాధానోపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ ప్రోత్సాహానికి అదనంగా శాసనసభ్యులు వంశీ తన సొంత నిధుల నుండి పదో తరగతిలో మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.25 వేలు చొప్పున నగదు ప్రోత్సాహాన్ని అందించారు. గన్నవరం జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. గన్నవరం మండల విద్యాశాఖాధికారి బి.శ్రీనివాసు నియోజకవర్గ విద్యా శాఖ నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. గొల్లనపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రాధానోపాధ్యాయులు కొల్లి సత్య జగదీశ్వరరావు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ రామిశెట్టి అంజనా కుమారి, జిల్లాపరిషత్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌసాని, బాపులపాడు ఎం.పీ.పీ యరగొర్ల నగేష్, ఉంగుటూరు ఎం.పీ.పీ వడ్లమూడి సరోజిని, గన్నవరం జెడ్.పీ.టి.సి అన్నవరపు ఎలిజబెత్ రాణి, బాపులపాడు జెడ్.పీ.టి.సి కొమరవల్లి గంగాభవాని, విజయవాడ రూరల్ జెడ్.పీ.టి.సి కాకర్లమూడి సువర్ణరాజు, స్థానిక ఎం.పి.టి.సి పడమట రంగారావు, విజయవాడ రూరల్ ఎం.ఈ.ఓ ఆదూరి వెంకటరత్నం, నియోజకవర్గంలోని అన్ని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీమోహన్

సంక్షేమ పథకాలు అందించటమే లక్ష్యం : సింహాద్రి

ప్రజాశక్తి-అవనిగడ్డ

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించాలనేదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. గురువారం సాయంత్రం మండల పరిధిలోని అశ్వరావుపాలెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నదీ, లేనిది తెలుసుకున్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడం ద్వారా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంచి పరిపాలన అందిస్తున్నారన్నారు. గ్రామ సర్పంచ్ పంద్రాజు లంకమ్మ ప్రసాద్ గ్రామంలోని సమస్యలపై ఎమ్మెల్యేకు ఒక వినతి పత్రం అందజేశారు. తమ గ్రామం నుండి అవనిగడ్డకు రహదారి సౌకర్యాలను ఆధునీకరించాలని కోరారు. అవనిగడ్డ కరకట్ట నుండి

స్టేట్ బ్యాంకు, లంకమ్మమాన్యం మీదగా అశ్వరావు పాలెం గ్రామానికి రోడ్డు మంజూరైనా పనులు ప్రారంభం కాలేదనానరు. ఉన్న రోడ్డు కూడా కనీసం నడవడానికి కూడా వీలు లేకుండా తయారైందన్నారు. జగనన్న కాలనీలో మౌలిక వసతులు కల్పించాలనీ, తమ గ్రామానికి రూ 60 లక్షలు మంజూరయ్యాయని త్వరిత గతిన పనులు ప్రారంభించి మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. సచివాలయం, రైతు భరోసా కేంద్రం, ఆసుపత్రి భవన నిర్మాణ పనులు తిరిగి ప్రారంభించి పూర్తి చేయాల్సిందిగా కోరారు. గ్రామంలో ఉన్న 12 మట్టి రోడ్లను సిసి రోడ్లను మంజూరు చేసి నిర్మించాలని అదేవిధంగా రైతులకు ఉపయోగకరంగా ఉన్న ఒకటో నెంబర్ కాలువపై రైతులు నడవటానికి మూడు కిలోమీటర్ల మేర కాలిబాట ఏర్పాటు చేయాల్సిందిగా ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత వారీగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతి దేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, గ్రామ పార్టీ కన్వీనర్ దాసినేని భాగ్యరాజు, సచివాలయాల కన్వీనర్ దాసినేని గోపాలకృష్ణ, గ్రామ నాయకులు దాసినేని రామకోటేశ్వరరావు రేపల్లె వెంకట కష్ణారావు విశ్వనాధుని పోతరాజు రేపల్లె నాగేశ్వరరావు, పాఠశాలల ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

పేర్ని నాని జాగ్రత్త...అంటున్న జనసైనికులు

మచిలీపట్నం రూరల్ : పేర్ని నాని వికృత చేష్టలు, పిచ్చి కూతలు కూస్తూ బందరు కోతి లాగా రంకెలు వేస్తే బందరు వదిలి పారిపోయలాగా చేస్తామని జనసైనికుల ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక జనసేన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జనసేన నాయకులు కొట్టే వెంకట్రావు మాట్లాడుతూ పేర్ని నాని రెండు చెప్పులు చూపిస్తే మేమూ రెండు చెప్పులు చూపిస్తామన్నారు. పిచ్చివాగుడు, వికృత చేష్టలు మానుకోకపోతే చెప్పులతో కొట్టి పేర్ని నానిని మచిలీపట్నం నుండి తరిమి కొడతామని హెచ్చరించారు. నీ అక్రమ

ఆస్తులు,గ్రానైట్ గ్యారీలు, వైజాగ్‌లోని పొలాలు కాపాడుకోవడానికి జగన్ వద్ద డ్రామాలు ఆడండని సూచించారు. అంతే గానీ మా నాయకుడు పవన్ కళ్యాణ్ గురించి పిచ్చి కూతలు కూస్తే రెండు చెప్పులతో కొట్టేందుకు సిద్ధం గా వున్నామన్నారు. వంపుగొడవల చౌదరి, బొమ్మసాని నరేష్, పినిశెట్టి నాగ ఛాయాదేవి వేణు, ఏడుంబాకుల వాసు, గంపల కృష్ణ, పీతల నాగేశ్వరరావు, కర్రి మహేష్, చిట్టూరి శివప్రసాద్, జన్ను నాగ రాజు, పృధ్వీ, అడపా యశ్వంత్, వేముల చక్రి నాగరాజు, సుదర్శన్, రామ్జ్యోతి, సత్తిబాబు, లక్ష్మణ, గణేష్, తోట భాస్కర్, శాయన శివ, తోట యశ్వంత్, రాజేష్,లంకే శ్రీనివాస్, మహమ్మద్ బాషి, ఉచా చంటి, గుణ్ణం వాసు, అడుసుమిల్లి శ్రీనివాస్, ఏరువ శ్రీనివాస్, హేమశ్రీ, వడ్డీ చిరంజీవి, వీరబాబు, మణిబాబు, కరుణాకర్ త్రిపురారి తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

హేమంత్ మృతదేహం లభ్యం

మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం పోర్ట్ పనులు జరగుతున్న నేపథ్యంలో తపసిపూడి పోర్ట్ బెర్త్ నంబర్ .1 దగ్గర గత సోమవారం ఫొటోలు దిగడానికి వెళ్లి అనుకొకుండా కాలుజారి సముద్రంలో పడిపోయిన ఆటో డ్రైవర్ హేమంత్ మృతదేహం ఇంతేరు వద్ద గురువారం గుర్తించినట్లు తాలూకా పోలీసులు తెలిపారు .ఏడుగురు స్నేహితులు కలిసి ఫొటోలు దిగడానికి తపసిపూడి పోర్ట్ బెర్త్ నంబర్ 1 దగ్గరకి వెళ్లి కాలు జారి పడిపోయిన తపసిపూడి కి చెందిన ఆటో డ్రైవర్ హేమంత్ గా గుర్తించారు. ఇప్పటివరకు హేమంత్ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పటు చేసి గాలింపు చర్యలు కూడా చేపట్టారు. ఇంతేరు వద్ద మృతదేహాన్ని గుర్తించినట్టు తాలూకా ఎస్ ఐ తెలిపారు.

శ్రీ బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్

ప్రజాశక్తి-పెడన

ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాల్లోనూ శ్రీ బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం సృష్టించారు. ఎంపిసి 470కు 452 మార్కులతో పేరక సాయి హర్షిత కళాశాల ప్రథమం, గుడిమెట్ల రామ్ కార్తీక్ 470కి 437 మార్కులతో ఎంపిసిలో ద్వితీయ స్థానం సాధించారు. బైపిసి గ్రూపులో వాసా ఝాన్సీ 285/440, సిఇసిలో షేక్ మయిమున్నీసా 362/500 మార్కులు సాధించగా , వృత్తి విద్యా కోర్సులు సైతం తమ ప్రభంజనాన్ని మరోసారి నిరూపించుకున్నాయి. ఓఏఎస్ కోర్సులో ఫస్టియర్ 500కు 457 మార్కులతో మధు సురేఖ తన జైత్రయాత్ర కొసాగించిందని ప్రిన్సిపాల్ చంద్రశేఖర రామారావు తెలిపారు. ప్రస్తుతం ఫస్టియర్‌లో అడ్మిషన్లు జనరల్ కోర్సులు ఎంపిసి, బైపిసి, సిఇసి, వృత్తి విద్యా కోర్సులు ఓఏయస్, ఏ అండ్ టి గ్రూపుల్లో తెలుగు, ఇంగ్లీష్ మీడియంల్లో బోధన జరుగుతున్న విషయాలను విద్యార్థులు తల్లిదండ్రులు గుర్తించి తమ పిల్లలను అతితక్కువ ఫీజుతో అత్యుత్తమ విద్యను అందించే , అర్హులైన , సమర్థత కలిగిన అధ్యాపకులు కలిగి శ్రీ బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆకాంక్షించారు. గ్రూపు టాపర్స్‌గా నిలచిన పేరక సాయి హర్షిత, వాసా ఝాన్సీలను కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర రామారావు, కళాశాల లైబ్రరీ సైన్స్ అధ్యాపకులు పేరిశెట్టి నాగరవి అభినందించారు. భవిష్యత్తులో ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రూపానాగశ్రీ,సైదా, శ్రీనుబాబు, నిరంజన్, గంగాధర్,ఆనందరావు, గిరి,రవి కుమార్,రాజ్యలక్ష్మి,దుర్గ,మధులత, ఉదయభాస్కర్,రాజ్యలక్ష్మి ,విజయ్, కార్యాలయ సిబ్బంది శిరీష, కనకదుర్గ, ఫణి దీనమ్మ,విద్యార్థులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు : వంశీ

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం పట్టణంలో పెరుగుతున్న జనాభాకి అనుగుణంగా మంచినీటి సమస్య రాకుండా చూసేందుకు చెరువులను రిజర్వాయర్‌గా మార్చే పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే వంశీ తెలిపారు. గురువారం గన్నవరం కోనాయి చెరువు వద్ద ఉన్న తొండం గట్టు వాగు పూడికతీత పనులను ఆయన ప్రారంభించారు. ముందుగా గట్టు పైన ఉన్న తుమ్మ చెట్లు తొలగించి ఆ తర్వాత గట్టును బలోపేతం చేస్తామని చెప్పారు. వాగులో నీటిని బయటకు తోడించి ఆరిన తర్వాత పూడిక తీయించాలని అధికారులను ఆదేశించారు. మర్లపాలెం చెరువు నుంచి వాగు గుండా కోనయ్య చెరువులోకి పోలవరం నీరు వచ్చేలా చర్యలు చేపడతామని వంశీ వివరించారు. తద్వారా గన్నవరం పట్టణంలో అందరికీ పోలవరం మంచినీరు అందించడానికి వీలుంటుందన్నారు. గన్నవరంలో అపార్ట్మెంట్ల నిర్మాణాలు అధికమవుతున్నాయని వాటిలోకి ఉండేందుకు వచ్చే ప్రజల సౌకర్యార్థం మంచినీటి వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పలువురు రైతులు మాట్లాడుతూ వాగు చుట్టూ ఆక్రమణలు జరిగాయని వాటిని సర్వే చేయించి తొలగించి పూడికతీస్తే ఎక్కువ ఉపయోగపడుతుందని చెప్పారు. ఆ విధంగానూ చర్యలు తీసుకుంటామని వంశీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనగాని రవి, వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, పార్టీ మండల అధ్యక్షులు పడమట సురేష్, గన్నవరం ఉపసర్పంచ్ పాలడుగు నాని పాల్గొన్నారు.

పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీ

పిల్లలకు చిత్రలేఖనం పోటీలు

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ (గన్నవరం)

మొదడు చురుగ్గా పనిచేసేందుకు, ఎదిగే పిల్లల్లో నైపుణ్యాలను పెంపొందించాలనే ఉద్దేశంతో బాపులపాడు మండలం వీరవల్లి శాలివాహన కాలనిలో అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులు ,తల్లులకు మట్టితో బొమ్మలు తయారుచేయడం, పేపర్ పై బొమ్మలు గీసే చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. గన్నవరం సిడిపిఒ వెంకటలక్ష్మి. ఆదేశాల ప్రకారం పిల్లలు ,తల్లులకు పోటీలు నిర్వహించనట్లు అంగన్వాడీ వర్కర్ రమాదేవి చెప్పారు.

చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

కార్మికులు సుబ్బారెడ్డిని స్ఫూర్తిగా తీసుకోవాలి

ప్రజాశక్తి-విజయవాడ, వన్‌టౌన్ : ముఠా కార్మికులకు సమగ్ర చట్టం చేసి వారి ఉపాధిని జీవన ప్రమాణాలను ప్రభుత్వం మెరుగుపరచాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎ గఫూర్ అన్నారు. ప్రముఖ కార్మిక నేత, ముఠా వర్కర్స్ యూనియన్ అగ్ర నాయకులు టి సుబ్బారెడ్డి 4వ వర్ధంతి బుధవారం నగరంలోని పలు ముఠా సెంటర్లలో ఘనంగా జరిగింది. గవర్నర్‌పేట ఎన్‌టిఆర్ కాంప్లెక్స్, వన్‌టౌన్ సామరంగచౌక్, తారాపేట్ మ్యాంగో మార్కెట్, రాజీవ్‌గాంధీ హోల్‌సేల్ కూరగాయల మార్కెట్, నొవటెల్ హోటల్ ఏరియాలోని మార్బుల్స్ తదితర ఏరియాల్లో సుబ్బారెడ్డి వర్ధంతి కార్యక్రమం జరిగింది. ముందుగా సుబ్బారెడ్డి చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన ముఠా కార్మికులనుద్దేశించి సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, గఫూర్, హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ కె.ఉమామహేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికనేత సుబ్బారెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని ముఠా కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర చట్టం అమలు కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వాలు గాలికొదిలేశాయని అన్నారు. అనేక పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వాలకు చీమకుట్టినట్లుగా కూడా లేదని దుయ్యబట్టారు. కార్మిక చట్టాల్లో మార్పులు చేసి, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించి వేస్తున్నాడని దుయ్యబట్టారు. విజయవాడ నగరంలో కార్మిక సమస్యల పరిష్కారం కోసం సుబ్బారెడ్డి ఎనలేని సేవ చేశారని గుర్తు చేశారు. ఆయన ప్రజా ప్రతినిధిగా కూడా కృషి చేశారని తెలిపారు. ముఠా రంగంలో సంప్రదాయాలు నెలకొల్పి సమస్యలు పరిష్కారం చేశారని వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాల వలన ధరల భారం కార్మికులపై పడుతున్నదని చెప్పారు. ముఠా ఆటోల నిర్వహణ భారంగా మారిందన్నారు. ముఠా కార్మికుల సంక్షేమం దెబ్బ తింటున్నదని వివరించారు. పిఎఫ్, పెన్షన్ ప్రమాద నష్ట పరిహారం వంటి సౌకర్యాలు ముఠా కార్మికులకు కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశాలలో ముఠా కార్మిక సంఘం నగర నేతలు ఎం సీతారాములు, ఇ.వి.నారాయణ,కాసయ్య, వెంకటరమణ, శ్రీను, రమణ, శ్రీకాంత్, వీరరాజు, మోహన్, ఎం బ్రహ్మయ్య, చౌదరి, నర్సింహులు, దాసు, ఈశ్వర్, శ్రీరాములురెడ్డి, సిఐటియు నేతలు ఎంవి సుధాకర్, కె దుర్గారావు, కోటి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గఫూర్, ఎవి నాగేశ్వరరావు

చోరీ కేసులో ఐదుగురు అరెస్టు

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలోని నిడమానూరులో ఇంటి తాళం పగలగొట్టి దొంగతనం చేసిన ఐదుగురు నిందితులను అరెస్ట్, వారి వద్ద నుండి రూ. 25 లక్షల విలువైన 394 గ్రాముల బంగారు ఆభరణాలు ఐదు మోటార్ సైకిళ్ళు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసు కమాండ్ కంట్రోల్ రూమ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రూరల్ డిసిపి అజిత వెజెండ్ల వివరాలు తెలిపారు. బుధవారం విజయవాడ ఎనికెపాడు సమీపంలో అనుమానితులైన ఐదుగురు వ్యక్తులను సి.సి.ఎస్ ఇన్స్పెక్టర్లు వై. రవి కుమార్, పి.కష్ణ అదుపులోకి తీసుకోగా బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేశారు. నిందితులు ఏలూరు, పశ్చిమగోదావరి, తూర్పు గోదావరి జిల్లాలతో పాటు ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ పోలీస్‌స్టేషన్ పరిధిలో పగటి దొంగతనాలు, మోటారు సైకిల్ దొంగతనాలు చేసినట్లు తమ విచారణలో నిందితులు ఒప్పుకున్నారన్నారు. నిందితుల్లో పశ్చిమ గోదావరి జిల్లా జంగారెడ్డి గూడెంనకు చెందిన పోలవరపు నాగదుర్గా ప్రసాద్, తాడేపల్లి గూడెంకి చెందిన ఎర్రసాని లక్ష్మణ్, గుత్తుల రవికుమార్, ఏలూరు జిల్లా భీమడోలు గ్రామానికి చెందిన తల్లిబోయిన నాగ దుర్గారావు, ఏలూరు పవర్ పేటకు చెందిన చిక్కాల రారాజు ఉన్నారన్నారు. జైలులో వీరందరూ స్నేహితులగా మారి విడుదలైన అనంతరం అందరూ కలిసి జైలులో అనుకున్న విధంగా దొంగతనాలు చేయాలనీ ఎనికెపాడులో ఒక ఇంటిని అద్దెకు తీసుకుని వుంటున్నారు. ఈ నెల 9న ఉదయం వారు గతంలో దొంగిలిచిన మోటారు సైకిళ్లను వేసుకుని నిడమానూరు వైపు వెళుతున్న సమయంలో ఒక ఇంటికి తాళం వేసి వుండటం గమనించారు. వెంటనే ఇంట్లోకి ప్రవేశించి బీరువాలోని సుమారు 394 గ్రాముల బంగారు ఆభరణాలను, నగదును తీసుకుని అక్కడ నుండి పారిపోయారు. బుధవారం ఎనికెపాడు సమీపంలో అనుమానంగా తిరుగుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకుని 394 గ్రాముల బంగారు ఆభరణాలను, ఐదు మోటార్ సైకిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సమావేశంలో క్రైమ్ ఏడిసిపి పి.వెంకటరత్నం, సిసియస్ ఎ.సి.పి. సిహెచ్.శ్రీనివాసరావు, సెంట్రల్ ఏసిపి పి.భాస్కరరావు, సిసిఎస్ ఇనిస్పెక్టర్లు వై.రవికుమార్, పి.కష్ణ, పటమట ఇన్స్పెక్టర్ డి.కాశీవిశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

భర్తకు ఏడేళ్లు జైలు

ప్రజాశక్తి-విజయవాడ: భార్యను అదనపు కట్నం కోసం వేధిస్తూ చనిపోయే విధంగా ప్రేరేపించిన భర్తకు ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.1700 జరిమానా విధిస్తూ స్థానిక మహిళా సెషన్స్ కోర్ట్ కం ఐదవ అదనపు జిల్లా, సెషన్స్ కోర్ట్ జడ్జి ఐ.శైలజాదేవి బుధవారం తీర్పునిచ్చారు. విజయవాడ గుణదలకు చెందిన కొండేటి నాగబాబు తన భార్య దుర్గమ్మను అదనపు కట్నం కోసం నిత్యం వేధిస్తుండేవాడు. నాగబాబు తన భార్యను తరుచూ మానసికంగా, శారీరకంగా హింసిస్తుండేవాడు. ఈ బాధలు భరించలేక దుర్గమ్మ 2017జూన్ 26న ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు భర్త పోలీసులకు తెలిపిన దానిపై, అతనిపై అనుమానంతో మాచవరం పోలీసు అధికారులు కేసు నమోదు చేసి విచారించారు. దర్యాప్తులో బాగంగా అప్పటి సెంట్రల్ ఎసిపి ఎన్.సత్యానందం నిందితుడైన కొండేటి నాగబాబును 2017 జులై 5న తేదిన అదుపులోనికి తీసుకుని అరెస్ట్ చేసి న్యాయస్థానంలో నిందితుడిని పోలీసులు హాజరుపరిచారు. నిందితుడిపై నేరం ఋజువైనందున బుధవారం మహిళా సెషన్స్ కోర్ట్ కం ఐదవ అదనపు జిల్లా, సెషన్స్ కోర్ట్ జడ్జి ఐ.శైలజాదేవి నిందితుడికి ఏడు సంవత్సరాల కఠిన కరాగారా జైలు శిక్ష, 1700 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

లైఫ్ స్కిల్ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రారంభం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: విద్యార్థులు ఉద్యోగ అవకాశాలకు లైఫ్ స్కిల్స్ కళాశాల ఎంతగానో దోహదపడుతుందని ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పేర్కొన్నారు. బుధవారం రాత్రి జగ్గయ్యపేట పట్టణం ముత్యాల రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన లైఫ్ స్కిల్ ఒకేషనల్ జూనియర్ కళాశాలను ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పదవ తరగతి, ఇంటర్ పాసైన విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందేందుకు జగ్గయ్యపేట పట్టణంలో ప్రప్రదంగా లైఫ్ స్కిల్స్ కళాశాలను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కళాశాలలో నర్సింగ్ ల్యాబ్ టెక్నీషియన్, ఎలక్ట్రికల్ టెక్నీషియన్ తదితర కోర్సులు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, కౌన్సిలర్లు గింజుపల్లి వెంకటరామయ్య, కళాశాల ప్రతినిధులు రంగాపురం నరసింహారావు, పెనుగొండ రాజీవ్, జల్లా తిరుపతిరావు, ప్రిన్సిపాల్ తంగేళ్ల వెంకటేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.

రూ.3 లక్షలు, బంగారం ఎగవేత

ప్రజాశక్తి-భవానీపురం: మాయమాటలు చెప్పి ఓ వ్యక్తి రూ.3 లక్షల నగదుతో పాటు బంగారం తీసుకుని ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతుండటంతో ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదుపై భవానీపురం పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఈస్ట్ గోదావరి జిల్లా తణుకులో విడిమాల సత్య అనంతలక్ష్మి నివాసం వుంటోంది. తన భర్తతో మనస్పర్ధలు రావడం వల్ల వేరుగా ఉంటోంది. 2019లో సత్య అనంతలక్ష్మి గొల్లపూడిలో నివాసం ఉంటున్న సమయంలో మర్రిపూడి శివరామకృష్ణతో పరిచయం ఏర్పడింది. ఆ సమయంలో అనంతలక్ష్మి దగ్గర 293 గ్రాముల బంగారం, రూ.3 లక్షల నగదు బిజినెస్ నిమిత్తం శిమరామకృష్ణ తీసుకున్నాడు. ఇప్పటివరకు డబ్బులు ఇవ్వకుండా మాయ మాటలు చెప్పుకుంటూ వస్తున్నాడు. ప్రస్తుతం శివరామకష్ణ మూలపాడులో నివాసం ఉంటున్నట్లు తెలిసి బాధితురాలు అక్కడికి వెళ్లి అడిగితే గొడవకు దిగాడు. దీంతో తనకు న్యాయం చేయాలని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బ్రిడ్జి పైనుంచి పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-వన్‌టౌన్: దుర్గగుడి దగ్గర మోడ్రన్ గెస్ట్ హౌస్ ఎదురుగా గల బ్రిడ్జి పైనుంచి ప్రమాదవశాత్తు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి గురువారం మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కస్తూరి రాధాకృష్ణమూర్తి తాడేపల్లిలో విజయేశ్వరస్వామి గుడి వద్ద రాత్రిపూట వాచ్‌మెన్‌గా పనిచేస్తుంటాడు. ఈనెల 14వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో సుమారు 45-50 సంవత్సరాల వయస్సు గల ఓ వ్యక్తి బ్రిడ్జి ర్యాంప్ పైనుండి కింద పడిపోయాడు. దేవాలయం చెప్పుల స్టాండ్ వద్ద ఉన్న సూర్యనారాయణ ఈ విషయాన్ని వాచ్‌మెన్‌కు తెలిపాడు. మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

డ్రెయినేజీ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణంలోని 19వ వార్డు అనాసాగరంలో ముత్యాలమ్మ గుడి వద్ద 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.3 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ డ్రైనేజీ, కల్వర్టు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహన్‌రావు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరామ్, ఏఈ ఫణి శ్రీనివాస్, కౌన్సిలర్‌లు ముందా మరియమ్మ, పాకాలపాటి కిరణ్, సొసైటీ అధ్యక్షులు పాములపాటి రమేష్, కర్రీ రవీంద్ర, గుడివాడ సాంబశివరావు, పట్టణ అధ్యక్షులు దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ర్యాంకులు 'శ్రీ అక్షర'కే సొంతం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ నుండే రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించటం శ్రీ అక్షర ప్రైమ్ ఎసి సొంతమని శ్రీ అక్షర విద్యా సంస్థలు ఛైర్మన్ గడుపూడి శ్రీరామ్ పేర్కొన్నారు. పరీక్ష ఏదైనా ఫలితాలు సాధించటంలో శ్రీ అక్షర విద్యాసంస్థలు ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. నందిగామ నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంత విద్యార్థులు విజయవాడ వెళ్లే అవసరం లేకుండా ఇంటర్మీడియట్ స్థాయిలోనే ఐఐటి, జెఇఇ నీట్ కోర్సులను అందిస్తున్నామని చెప్పారు. ఉన్నతస్థితిలో విద్యార్థులను చూడాలన్నదే తమ ఆశయమని పేర్కొన్నారు. అనుభవం కల్గిన సొంత యాజమాన్య పర్యవేక్షణలో విద్యా బోధన అందిస్తున్నామని, సుమారు 60 గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పిస్తూ విశాలమైన ప్రాంగణంలో విద్య అందిస్తున్నామని చెప్పారు. అదునాథన లేబరేటరీ సౌకర్యం, కంప్యూటర్ ల్యాబ్, మినరల్ వాటర్ అందిస్తున్నామని చెప్పారు.

పశ్చిమ కృష్ణాలో తమ విద్యా సంస్థలు మంచి ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు. సువిశాలమైన ఎసి క్లాస్‌రూమ్స్, సెక్షన్‌కు 30 మంది విద్యార్థులు, ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించే సౌకర్యం, క్రీడలకు ప్రాధాన్యత, సిసి కెమెరాలు పర్యవేక్షణ విశాలమైన స్టడీ అవర్స్ ప్రాంగణం, సీనియర్ లెక్చరర్ల ద్వారా మోటివేషన్ అండ్ కౌన్సిలింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులకు వేర్వేరు హాస్టల్ వసతి సౌకర్యం ఉందన్నారు. పరిశుభ్రమైన

కిచెన్, డైనింగ్, నాణ్యమైన సరుకులతో రుచికరమైన భోజనం, హాస్టల్ సౌకర్యం కలదన్నారు. దూర ప్రాంత విద్యార్థులకు బస్సు సౌకర్యం కలదని వివరించారు. 2023 ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలల్లో సిరిపురపు లావణ్య స్టేట్ రెండవ ర్యాంకు, రామిరెడ్డి బాల అఖిల స్టేట్ మూడో ర్యాంకు సాధించారని పేర్కొన్నారు. జెఇఇ మెయిన్స్ 2023లో ఆలిండియా 39వ ర్యాంకు కామా తరుణ్ సాధించాడన్నారు. ఎపి ఎంసెట్, టిఎస్ ఎంసెట్‌లో తమ విద్యార్థులు ముందంజలో నిలిచారని పేర్కొన్నారు.

రక్త దానం ప్రాణ దానంతో సమానం

బిఇఎల్ జిఎం జితేంద్ర సింగ్

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

రక్తదానం మరొకరికి ప్రాణం దానంతో సమానమని భారత్ ఎలక్ట్రానిక్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ జితేంద్ర సింగ్ అన్నారు. గురువారం స్థానిక భారత్ ఎలక్ట్రానిక్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్త

రక్తదాతను అభినందిస్తున్న జితేంద్రసింగ్

దాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని సంస్థ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. మచిలీపట్నం, ప్రభుత్వ సర్వోజన ఆస్పత్రి, డాక్టర్ పట్టాభి రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సంయుక్తంగా నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో 90 మంది నుండి రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా బెల్ జీఎం మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న మరొకరికి రక్తదానం ద్వారా జీవితాన్ని ప్రసాదించగలమన్నారు. రక్తదానం చేయటం మరొకరికి జీవన దానం చేయడమేనన్నారు. రక్తదానం అనేది మనందరి సమాజ బాధ్యతని తెలిపారు. రక్త దానం చేసిన ఉద్యోగులను అభినందించారు. కృష్ణాజిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ టి ఎస్ ఎస్ బాలాజీ మాట్లాడుతూ సామాజిక స్పృహతో అత్యంత విలువైన రక్తాన్ని ఇచ్చి ఆపదలో వున్నవారిని ఆదుకుంటున్న అందరూ అభినందనీయులేనన్నారు. రాష్ట్రంలో స్వచ్ఛంద రక్త దాతలను గుర్తిస్తూ, సేకరించిన రక్తాన్ని పేదలకు, ఆపదలో వున్నవారికి రెడ్ క్రాస్ సొసైటీని అందిస్తుందని తెలిపారు. ఒకరి రక్త దానంతో ఒకరికి ప్రాణం పోయటం పాత కాలపు మాటలని, ప్రస్తుతం ఒకరి రక్తదానంతో ముగ్గురి ప్రాణాలు కాపాడడం నూతన టెక్నిక్ అన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహించే అత్యాధునిక బ్లడ్ బ్యాంకులలో సేకరించిన రక్తాన్ని ఎర్రరక్తకణాలు, ప్లాజ్మా, ప్లేట్ లెట్స్ అనే మూడు భాగాలుగా (కంపోనెంట్స్) విభజించి, భద్రపరచి, ఆపదలో ఉన్న ముగ్గురికి అందించటం జరుగుతుందన్నారు. తలసేమియా వ్యాధితో బాధపడే చిన్నారులకు ప్రతి 3 నెలలకు ఒక సారి రక్త మార్పిడి చేయాలని, ఇలాంటి పిల్లలకు రెడ్ క్రాస్ సొసైటీ ఉచితంగానే రక్తం అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సర్వోజన ఆస్పత్రి డాక్టర్లు డా గీతా వాణి, డా. రాయప రెడ్డి, డా. సునీత, డా. హిమబిందు, జిల్లా రెడ్ క్రాస్ కార్యదర్శి బి శంకర్ నాథ్, కోశాధికారి కె రామ్ బాలాజీ, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డా. హనుమంతయ్య, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదల చదువుకు జగన్ భరోసా

పమిడిముక్కల ఎంపిపి వేదసుప్రజ

ప్రజాశక్తి-పమిడిముక్కల

రాష్ట్రప్రభుత్వం అన్ని తరగతుల ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని పమిడిముక్కల మండల పరిషత్ అధ్యక్షురాలు కాసాని వేదసుప్రజ అన్నారు. పమిడిముక్కల మండలంలోని వీరంకి ప్రాథమిక పాఠశాలలో జగనన్న విద్యాకానుక కిట్లను గురువారం ఆమె విద్యార్థులకు అందజేశారు. 3 జతల యూనిఫారాలు (క్లాత్), ఒక జత బూట్లు, రెండు జతల సాక్సులు, బెల్టు, ఒక సెట్ పాఠ్య

మాట్లాడుతున్న పమిడిముక్కల ఎంపిపి కాసాని వేదసుప్రజ

పుస్తకాలు, నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగ్ వంటివి అందజేశారు. ఈ సందర్భంగా కాసాని వేద సుప్రజ మాట్లాడుతూ విద్యార్థులు కోసం జగన్ ప్రభుత్వం పలు పథకాలు అందుబాటులో ఉంచిందన్నారు. పేద విద్యార్థులకు భారం లేకుండా చదువు కొనసాగించేలా ఏర్పాట్లు చేసిందన్నారు. నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయన్నారు. సిఎం వైఎస్ జగన్ స్ఫూర్తితో పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్‌కుమార్ విద్యారంగం బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నారన్నారు. వీరంకి గ్రామాభివృద్ధి కట్టుబడి ఉన్నామన్నారు. మండల ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వీరంకి గ్రామ సర్పంచ్ కాసాని నాగేశ్వరమ్మ, ఉపాధ్యాయుల గాయత్రి, వీరంకి వెంకటేశ్వర్లు, తల్లిదండ్రులు, విద్యా కమిటీ చైర్మన్ పాల్గొన్నారు.

విద్యాదీవెన కిట్లు పంపిణీ

పెడన : విద్యార్థులకు జగనన్న విద్యా కానుక వరం లాంటిదని ఎంపీపీ రాజులపాటి వాణి అచ్యుతరావు అన్నారు. గురువారం నాడు మండలంలోని చెన్నూరు చేవేంద్ర గ్రామాల్లో జగనన్న విద్యా కానుక కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు కొండవీటి నాగబాబు, ఎంపీటీసీ అంకెం గిరిబాబు, వైసీపీ నాయకుడు ఎర్రంశెట్టి శివ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు కొండాలమ్మ ఆలయంలో లక్ష మల్లెల పూజ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వేమవరం గ్రామంలోని శ్రీ కొండాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద శుక్రవారం

అమ్మవారికి లక్ష మల్లెల పూజ కార్యక్రమం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి కానూరి సురేష్‌బాబు తెలిపారు. ఉదయం 6 గంటలకు అమ్మవారికి అభిషేకం, 8 గంటల నుండి అమ్మవారికి లక్ష మల్లెల తో పూజా కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ జరుగునని తెలిపారు. ఏర్పాట్లను ధర్మకర్తల మండలి చైర్మన్ శేషం గోపి పరిశీలిస్తారని తెలిపారు.

జోగి రాజీవ్ ఆధ్వర్యంలో 19న విద్యార్థులకు సత్కారం

ప్రజాశక్తి పెడన

పెడన నియోజకవర్గం పరిధిలోని 36 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి చదువుకుని అత్యుత్తమ ప్రతిభా పాటవాలు ప్రదర్శించి, మంచి మార్కులతో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలచిన 108 మంది విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందించేందుకు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ తనయుడు జోగి రాజీవ్ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇటీవల జరిగిన ఆసరా వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో ఆయన ఈ మేరకు హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. సోమవారం సాయంత్రం 4 గంటలకు మచిలీపట్నం-విజయవాడ జాతీయ రహదారిపై గూడూరు గ్రామంలోని సుమా కన్వెన్షన్ హాల్‌లో నగదు ప్రోత్సాహాలను అందజేయనున్నామని రాజీవ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో అత్యధిక మార్కులు సాధించిన మొదటి ముగ్గురికి ప్రథమ బహుమతిగా రూ.20 వేలు, రెండో బహుమతిగా రూ.15 వేలు, తృతీయ బహుమతిగా రూ.10 వేలు అందజేస్తామని పేర్కొన్నారు.

టిడ్కో ఇళ్లలో అవినీతిపై సమాధానం చెప్పాలి : రావి

ప్రజాశక్తి-గుడివాడ

గుడివాడ మండలం మల్లయ్యపాలెంలో టిడ్కో గృహాల్లో గతంలో గుర్తించిన లబ్ధిదారుల్లో 1600 మంది పేర్లను ఎందుకు ఎందుకు తొలగించారో సమాధానం చెప్పాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ప్రశ్నించాలని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు కోరారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడ్కో ఇళ్ల నిర్మాణం ఏవిధంగా జరిగిందో ఇప్పటి పేటిఎం బ్యాచ్‌ను పోషిస్తున్న కొడాలి నానికి తెలుసా? అని ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మానస పుత్రిక టిడ్కో ఇళ్లని పేర్కొన్నారు. కేంద్రం అనాడు ప్రధాన మంత్రి అవాజన యోజన పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 12లక్షల మందికి జిల్లా కమిటీలను ఏర్పాటుచేసి కారు, సొంత స్థలం, ఇన్‌టాక్స్‌లేని వారు, హౌసింగ్ లేని అర్బన్ ఏరియా వారిని ఎంపిక చేశారన్నారు. చదువులేని కొడాలికి టిడ్కో ఇళ్లు షీల్ వాల్డ్ టెక్నాలజీతో నిర్మించారనే విషయం తెలుసా? అని ప్రశ్నించారు. సొల్లు కబుర్లు చెప్పే నాని 1600 మందిని ఎలా తప్పించారని ప్రశ్నించారు. చంద్రబాబు ఆలోచనలతో ఇచ్చిన ఇల్లు నేడు జగన్‌మోహనరెడ్డి తను సొంతంగా నిర్మించి ఇచ్చినట్లుగా చెప్పటం సిగ్గుచేటన్నారు. గత 4 సంవత్సరాలుగా టిడ్కో ఇళ్ల మోహం చూడని కొడాలి

మాట్లాడుతున్న రావి వెంకటేశ్వరరావు

నాలుగు నెలల నుంచి చేస్తున్న హడావుడి అంతా ఇంతా కాదన్నారు. నేటికీ టిడ్కో గృహాల్లో త్రాగునీరు, డ్రెయినేజీలు, కరెంట్ సదుపాయాలు పూర్తిస్థాయిలో లేవన్నారు. ఈ సమావేశంలో పట్టణ, రూరల్ మండలం అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, నాయకులు పొట్లూరి వెంకటకృష్ణారావు, శొంఠి రామకృష్ణ, కర్రే వెంకటగిరి, నాగరాజు, శేషు, రజనీకాంత్, వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.



కోనేరు గ్రీష్మను సత్కరిస్తున్న మండలి బుద్ధప్రసాద్

కోనేరు గ్రీష్మకు బుద్ధప్రసాద్ సత్కారం

ప్రజాశక్తి-చల్లపల్లి

కాకినాడ జేఎన్టీయూ పరిధిలో 2021-బిటెక్ ఇసిఇ విభాగంలో ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచి బంగారు పతకం పొందిన చల్లపల్లి మండలం రామానగరానికి చెందిన కోనేరు గ్రీష్మను మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అభినందించారు. గురువారం రామానగరంలోని గ్రీష్మ స్వగృహానికి వెళ్లిన ఆయన గ్రీష్మను అభినందించి దుస్సాలువాతో సత్కరించారు. భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థిని తల్లిదండ్రులు కోనేరు శ్రీనివాసరావు, శారద దంపతులను బుద్ధప్రసాద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు మండలి వెంకట్రామ్(రాజా), ఎంపిటీసీ మాలెంపాటి శ్రీనివాసరావు, చల్లపల్లి ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, టీడీపీ నేత గొరిపర్తి సుబ్బారావు, కోనేరు బలరామ్ పాల్గొన్నారు.

గొర్రెపాటి వెంకట సుబ్బయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి-ఘంటసాల

స్వాతంత్ర సమరయోధులు, రైతాంగ నేత, కిసాన్ గొర్రెపాటి వెంకట సుబ్బయ్య 120వ జయంతి ఘంటసాలలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గురువారం ఘనంగా జరిగింది. ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విద్యాలయ పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ పరిశోధన స్థానంలో చురుకైన 'అభ్యుదయ రైతులు' 14 మందికి సన్మానించారు. మాజీ మంత్రి, డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్ ముఖ్య అతిథిలుగా పాల్గొని రైతులను ఘనంగా సత్కరించారు. తొలుత ఆచార్య ఎన్జీ.రంగా, కిసాన్ గొర్రెపాటి వెంకట సుబ్బయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, టిడిపి మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, టిడిపి యువనేత, ఉపసర్పంచ్ అయినపూడి భాను ప్రకాష్, సర్పంచులు బి. వెంకటేశ్వరమ్మ, బెల్లంకొండ అమలేశ్వరరావు, ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో- ఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీలత, కెవికె శాస్త్రవేత్తలు, గ్రామ ప్రముఖులు, పలువురు రైతు సోదరులు పాల్గొన్నారు.



రైతులను సత్కరిస్తున్న ప్రతినిధులు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు కృష్ణాజిల్లా యువకుల దుర్మరణం

ప్రజాశక్తి-మద్దిపాడు (ప్రకాశం జిల్లా) వేగంగా వస్తున్న బైకు అదుపుతప్పి డివైడర్ను ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మరణించారు. ఈఘటన ప్రకాశంజిల్లా పద్దిపాడు మండలంలోని గుండ్లాపల్లి వద్ద గురువారం చోటుచేసుకుంది. మద్దిపాడు ఎస్ఐ శ్రీకాంత్ కథనం ప్రకారం.. కష్ణా జిల్లాకు చెందిన రవితేజ (22), శివతేజ (21) ఒంగోలులోని తమ మిత్రుడు పుట్టినరోజు వేడుకలకు బుధవారం రాత్రి హాజరయ్యారు. వేకువజామున తిరుగు ప్రయాణంలో బైక్‌పై వేగంగా విజయవాడ వెళుతున్నారు. గుండ్లాపల్లి ఫ్లైఓవర్ దాటిన తర్వాత బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొట్టింది. దీంతో ఇద్దరూ అక్కడికక్కడే మరణించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు జిజిహెచ్‌కు తరలించారు. వీరిద్దరూ విజయవాడ సిద్దార్థ లా కాలేజీలో ఫైనలియర్ చదువుతున్నారు.

మొదటిపేజీ తరువాయి

యువతరానికి దారీ దీపం శ్రీశ్రీ

ఉత్తేజకరమైన మార్చింగ్ బ్యాండ్‌ను వినిపించాడని అన్నారు. సామాజిక, ప్రకతి అంశాలపైనే కాకుండా జాతీయ, అంతర్జాతీయ సమస్యలపై తన కలం గళం విప్పారని, మరో వందేళ్ళ గడిచినా శ్రీశ్రీ సాహిత్యం సజీవమని అన్నారు. శ్రీశ్రీ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలకు సాంస్కతిక పునరుజ్జీవనానికి పదును పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొప్పర్తి రాంబాబు, సాహితీ వేత్త విశ్వేశ్వరరావు, ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు గోళ్ల నారాయణరావు, జాషువా సంస్కతిక వేదిక కార్యదర్శి గుండు నారాయణ, అరసం జిల్లా కార్యదర్శి మోతుకూరి అరుణ కుమార్, విరసం రాష్ట్ర నాయకులు అరసవిల్లి కష్ణ, సత్యాజి, సిసిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, అరసం ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరుచూరి అజయ్ కుమార్, జన సాహితి కార్యదర్శి దివి కుమార్, సాహితీ స్రవంతి కార్యదర్శి సత్యరంజన్, శ్రీశ్రీ సాహిత్య నిధి కన్వీనర్ సింగంపల్లి అశోక్ కుమార్ ఎపి ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు పి.చంద్రా నాయక్, అర్.పిచ్చయ్య, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు మందగళ్ళ సాయి కుమార్, లంకె సాయి కుమార్, వివిధ సంఘాల ప్రతినిధులు శమంతకమణి, యువి రామరాజు తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాల పంపిణీకి నేడు సిఎం శ్రీకారం

అడుగుల ప్లాట్లకు ఎటువంటి రిజిస్ట్రేషన్ చార్జీలు లేకుండా ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయించింది. ఈ టిడ్కో గహాల ప్రాంగణంలో రాకపోకలకు వీలుగా అప్రోచ్ రహదారులు, సిమెంట్ కాంక్రీట్ రహదారులు, కాల్వలు, వరద కాల్వలు, కల్వర్టులు, నీటి సరఫరా జలాశయాలు, పైప్‌లైన్లు, అంతర్గత నీటి సరఫరా విభాగం, మురుగునీటి శుద్ధి కర్మాగారం, విద్యుత్తు వంటి సామాజిక మౌలిక సదుపాయాలను ప్రభుత్వం రూ.48.52 కోట్లతో ఉచితంగా లబ్ధిదారులకు కల్పించింది.

ఆరేళ్ళ తర్వాత సొంతింటి కల సాకారం

కృష్ణాజిల్లా మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరుల్లో టిడ్కో గృహాల నిర్మాణం చేపట్టారు. 2017లో టిడిపి ప్రభుత్వ హయాంలో వీటి నిర్మాణం చేపట్టినా పనులు నత్తనడకన సాగాయి. 2019లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుదీర్ఘకాలం వీటి నిర్మాణాలను నిలిపివేసింది. దీంతో లబ్ధిదారులు ఆరేళ్లపాటు సొంత ఇల్లు సమకూరక అద్దెల భారం మోయాల్సి వచ్చింది. గుడివాడలో గృహ నిర్మాణాలు పూర్తయినా వాటిని పంపిణీ చేసే కార్యక్రమం ఇప్పటికి మూడుసార్లు వాయిదా పడుతూ వచ్చింది.

బందరు, ఉయ్యూరుల్లో ఎప్పటికో ?

మచిలీపట్నం (బందరు) నగర పాలక సంస్థ పరిధిలో 6,400 మందికి టిడ్కో గృహాలు మంజూరయ్యాయి. అయితే ప్రభుత్వం దేశాయిపేట, గో సంఘం ప్రాంతాల్లో 2304 ప్లాట్లు మాత్రమే నిర్మించింది. పూర్తయిన ప్లాట్ల మంజూరుకు లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు. ఉయ్యూరులో ఇళ్ల నిర్మాణం ఎప్పటికి పూర్తవుతుందో తెలియని పరిస్థితి నెలకొంది.

కౌలు రైతులకు సకాలంలో రుణాలు

అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈఏడాది జిల్లాలో 20,557 చిరువ్యాపారులకు రుణాల మంజూరు లక్ష్యంగా నిర్ధేశించామని, వీటిలో 8,236 రూరల్ ప్రాంతంలోను, విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 10,848 తోపాటు జగ్గయ్యపేట, నందిగామ, తిరువూరు పట్టణ ప్రాంతాలలో 12,321 మంది గుర్తించిన చిరువ్యాపారులకు పూర్తి స్థాయిలో రుణాలను అందించాలని కోరారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు వివిధ కేటగిరిలలో గృహాలను నిర్మించుకునేందుకు అందించే ఆర్థిక సహాయ లక్ష్యాలను బ్యాంకర్లు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 7,536 మంది లబ్ధిదారులకు 262 కోట్ల 34 లక్షల రూపాయల రుణ లక్ష్యానికిగాను 3,765 మంది లబ్ధిదారులకు రూ.92 కోట్లు ఇచ్చారని, మిగిలినవి కూడా ముఖ్యంగా నగరపాలక సంస్థ పరిధిలో సంబంధిత బ్యాంకులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ డిల్లీరావు అన్నారు. ప్లానింగ్‌బోర్డు వైస్ చైర్మన్, శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చిరువ్యాపారులకు అండగా ఉండే జగనన్న తోడు పథకంలో అసలైన లబ్దిదారుల ఎంపికకు అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక డ్రైవ్ ద్వారా గుర్తించి డూప్లికేషన్ లేకుండా చూడాలన్నారు. చిరు వ్యాపారులకు...వడ్డీ వ్యాపారుల నుండి రక్షణ కల్పించే జగనన్న తోడు పథకానికి, రుణాలు మంజూరు చేయడంలో కొన్ని బ్యాంకులు లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోనే పెండింగ్ దరఖాస్తుల సంఖ్య ఎక్కువగా ఉందని, వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరంలోని సెంట్రల్ నియోజకవర్గ పరిధిలో స్వయం సహాయక సంఘాలు బ్యాంకుల లావాదేవీలు నిర్వహించుకునేందుకు 15 వేల మంది ఖాతాదారులు నగరం నుండి 8 కిలోమీటర్ల దూరంలోని కానూరు ఇండియన్ బ్యాంకుకు వెళ్లాల్సి వస్తోందని, సమీపంలోని మధురానగర్‌లో ఇండియన్ బ్యాంక్ బ్రాంచ్ ఏర్పాటు చేయాలని బ్యాంక్ అధికారుల దృష్టికి శాసనసభ్యులు తీసుకొచ్చారు. ఈసమావేశంలో డిసిసి కన్వీనర్, యూనియన్ బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ముప్వల శ్రీధర్, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఎజియం ఎంజెడ్. రెహమాన్, నాబార్డ్ డిజిఎం మిళింద చౌసాల్కర్, ఎల్‌డిఎం ప్రియాంక, డిఆర్‌డిఏ పీడీ కె.శ్రీనివాస్, యుసిడి పీడీ శకుంతల, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌సి డివి రమణ, హౌసింగ్ పీడీ రజినీ కుమారి, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

వద్ధుల పట్ల సమాజ పోకడల్లో మార్పులు విచారకరం : కలెక్టర్

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : వద్ధాప్యం కూడా మలిదశ బాల్యం వంటిదేనని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీ రావు అన్నారు. ప్రపంచ వద్ధుల వేధింపుల నివారణ అవగాహన దినం సందర్భంగా నగరంలోని కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో గురువారం సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో వద్ధుల పట్ల సమాజంలో వస్తున్న మార్పులు విచారకరమన్నారు. తమ సంతానం ఉన్నత స్థానం పొందేందుకు జీవితాలను ఫణంగా పెట్టి వారి పురోభివద్ధికి కషిచేసిన తల్లిదండ్రుల పట్ల కొంతమంది వ్యవహరిస్తున్న తీరు బాధాకరమన్నారు. విదేశాల్లో జీవిస్తున్న సంతానం తమ తల్లిదండ్రులను బాధ్యతా రాహిత్యంగా వదిలేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈమధ్యకాలంలో తల్లిదండ్రులు కూడా తమకున్న సంతానంలో అందరినీ సమానంగా చూడకపోవడం కూడా ఈ తరహా ఘటనలకు కారణం కావచ్చని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఆర్థికపరమైన అంశాలలో కొందరు తల్లిదండ్రులు తాము కూడబెట్టిన ఆస్తుల పంపకం విషయంలో అనాలోచిత నిర్ణయాలు తీసుకోకుండా అందరికీ సమాన ప్రాధాన్యత కల్పించాలని సూచించారు. ఇదేసమయంలో తమ సంతానం తమ పట్ల నిర్లక్ష్యం చూపితే తల్లిదండ్రులు సంతానానికి దాఖలుపరిచిన ఆస్తులను తిరిగి వెనక్కి తీసుకునేలా న్యాయవాదుల సలహా తీసుకోవాలని సూచించారు. వద్ధులపై జరుగుతున్న మానసిక, శారీరక దాడులు, వారితో దుష్ప్రవర్తన, తేలిక భావం ప్రదర్శించడం వంటి అంశాలను వృద్ధులు చట్టబద్ధంగా ఎదుర్కొనేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. మనదేశంలో ఇటువంటి కార్యక్రమం నిర్వహించే పరిస్థితి లేని రోజు రావాలని ఆకాంక్షించారు. కొన్ని దేశాల్లో వద్ధుల పట్ల సమాజంలో చాలా గౌరవం ఉంటుందన్నారు. జపాన్, నార్వే, స్వీడన్ వంటి దేశాల్లో ఇటువంటి అవగాహన కార్యక్రమాలు, సదస్సులు నిర్వహించటం లేదని తెలిపారు. ఆయా దేశాలలో వద్ధుల పట్ల గౌరవభావంతో వ్యవహరించడంతోపాటు చట్టాలు కూడా చాలా బలంగా ఉంటాయన్నారు. అటువంటి పరిస్థితి మన దేశంలో కూడా రావాలన్నారు. డిఆర్‌వో కె.మోహన్‌కుమార్, సబ్ కలెక్టర్ ఆదితి సింగ్ మాట్లాడారు. ఈకార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ శాఖ, హెల్ప్ ఏజ్ ఇండియా ఆధ్వర్యంలో రూపొందించిన జాతీయ వృద్ధుల హెల్ప్‌లైన్ అవగాహన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వి.కామరాజు, సీనియర్ సీటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రకటన
In The Court Of The Hon□ble II Addl. Senior Civil Judge at Vijayawada
I.P.No.15/2021

Between
Mallampatti Durga Rani ...Petitioner
And
Nudurumati Krishna Prasad & 2 others ...Respondents
To,
R-2 Pamarthi Lakshmi, D/o P.Nagendra, Flat No.G2, Mallesh Block in Vinayaka Residency, Ground Floor, Gollapudi Village, Vijayawada.
R-3 Pamarthi Nagendra, S/o P.Subramanyam, Flat No.G2, Mallesh Block in Vinayaka Residency, Ground Floor, Gollapudi Village, Vijayawada.

పై నెంబరు గల కేసును పిటిషనర్ పై ఇరువురి పై కూడ దాఖలు చేయగా అందు నిమిత్తం ఎన్ని పర్యాయములు మీకు కోర్టు ద్వారా నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా పై నెంబరుగల కేసు ది.30-06-2023వ తేదికి వాయిదా అయివున్నది. కావున ఆరోజు ఉదయం 10-30గ.లకు పై నెంబరు గల కోర్టులో హాజరు అయి మీ అక్షేపణలు తెలుపవలసినది. లేనిచో మీ పరోక్షమునందు శ్రీ కోరుట వారు తీర్మానించగలరని యిందు మూలముగా తెలియజేమడమైనది.
//By Order//

Rampille Srinivasa Rao,
NV street, Kothapet, Vijayawada-1

ప్రకటన
మహారాజశ్రీ విజయవాడ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో
ఐ.పి.నెం.99/2022

బిట్వీన్
యలమంచి శివరామకృష్ణ ...Petitioner
Vs.
1.పోతులూరి నాగేశ్వర రావు
2.పోతులూరి శ్రీనివాస రావు ...Respondents
1.పోతులూరి నాగేశ్వర రావు, తండ్రి(లేటు) చంద్రయ్య, డోర్ నెం.7-4/5, పోరంకి గ్రామము, పెనమలూరు మండలం, కృష్ణాజిల్లా. (R1)

పై నెంబరు ఐ.పి లో మీరు అనగా respondent నెం.1 నోటీసు నిమిత్తము శ్రీ కోర్ట్ వారు ది.27-06-2023వ తేదీ నాటికి వాయిదా వేసి యున్నారు. కావున మీరు అనగా respondent 1 No.1 స్వయముగా గాని లేదా మీ తరపున న్యాయవాది గారు గాని శ్రీ కోర్ట్ వారి ఎదుట 27-06-2023వ తేదీన ఉదయము 10-30 ని.లకు హాజరు అయ్యి మీ ఆక్షేపణలు ఏమైన ఉన్న యడల శ్రీ కోర్ట్ వారికి తెలియ పరచ వలేను. కావున మీరు ఈ పత్రిక ప్రకటన ద్వారా ఐ.పి విషయమును తెలియ పరచుచున్నాము. మీరు గాని మీ తరపున న్యాయవాది గారు గాని ది.27-06-2023న శ్రీ కోర్ట్ వారి ఎదుట హాజరు కానీ పక్షంలో శ్రీ కోర్ట్ వారు సదరు ఐ.పి ని మీకు పరోక్షముగా తీర్మానించ గలరని తెలియ పరచుచున్నాము.
Note:శ్రీ కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు

ఇట్లు
R.శరత్ చంద్ర,
Advocate,
Vijayawada.
Cell:9440139317

IN THE COURT OF THE V ADDITIONAL JUNIOR CIVIL JUDGE, VIJAYAWADA
O.S.No.1774/2022

Between:
BHARAT SANCHAR NIGAM LIMITED, Rep.by it□s Assistant General Manager (Admn) ...Plaintiff
And
M/s.Karvy Data Management Services Limited, Rep.by it□s Managing Director, C.Partha Sarathy ...Defendant
To,
M/s.Karvy Data Management Services Limited, Rep.by it□s Managing Director, C.Partha Sarathy, Hindu, age 66 years, D.No.6-82/1, Near Panchayat Office, Guntupalli-521241, Vijayawada J.C.J.C

The above numbered case is posted for Suit Summons to the defendant by way of paper publication. The above defendant should appear before the Honourable Court on 26-06-2023 at 10-30 A.M. and file his Written Statement if, any. Else the Defendant will be decided exparte, and the matter will be decided expertly.

ITHAPU SUBRAHMANYESWARA RAO,
Advocate for plaintiff
D.No.23-23-46A, Sivarao Street,
Vijayawada-520011, Cell:9291530307

IN THE COURT OF THE V ADDITIONAL JUNIOR CIVIL JUDGE, VIJAYAWADA
O.S.No.1780/2022

Between:
BHARAT SANCHAR NIGAM LIMITED, Rep.by it□s Assistant General Manager (Admn) ...Plaintiff
And
M/s.Karvy Data Management Services Limited, Rep.by it□s Managing Director, C.Partha Sarathy ...Defendant
To,
M/s.Karvy Data Management Services Limited, Rep.by it□s Managing Director, C.Partha Sarathy, Hindu, age 66 years, D.No.6-82/1, Near Panchayat Office, Guntupalli-521241, Vijayawada J.C.J.C

The above numbered case is posted for Suit Summons to the defendant by way of paper publication. The above defendant should appear before the Honourable Court on 26-06-2023 at 10-30 A.M. and file his Written Statement if, any. Else the Defendant will be decided exparte, and the matter will be decided expertly.

ITHAPU SUBRAHMANYESWARA RAO,
Advocate for plaintiff
D.No.23-23-46A, Sivarao Street,
Vijayawada-520011, Cell:9291530307

Before The District Consumer Disputes Redressal Commission at Vijayawada
C.C.No.54/2017

Between:
Vasadi Sudhakar ...Complainant
And
M/s. A-Z Properties and others ...Opp Parties

Opp Parties:-
6.Medapati Surya Prakasa Reddy, S/o Chanti Reddy
7.Kanagala Ram Babu, S/o. Narasimha Rao
8.Dwarampudi Venkata Reddy, S/o Veereddi
9.Medapati Siva Balakrishna Reddy, S/o Chanti Reddy
All are R/o.7-285A, Banginapalli Thota, Nuzvid, Krishna District.

పై నెంబరు కంప్లైంటు ది.17-07-2023 తేదికి వాయిదా కలిగివున్నది. కావున 6 to 9 వ Opp Parties ది.17-07-2023 తేది ఉ.10-30గం.లకు స్వయముగా గాని, అడ్వకేటు ద్వారా గాని కోర్టువారి ఎదుట హాజరై తమకు గల ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమునందు తీర్మానించబడును.
//BY ORDER OF COURT//

ఇట్లు
VENKAT S.P.M,
Advocate for Complainant,
Vijayawada,Cell:9346185636

గ్రామపంచాయతీ కార్యాలయం, గరికపర్రు
తోట్లవల్లూరు మండలం, కృష్ణాజిల్లా. తేది : 15-6-2023
బహిరంగ వేలం ప్రకటన

కృష్ణా జిల్లా, తోట్లవల్లూరు మండలం, గరికపర్రు గ్రామ పంచాయతీ పరిధిలో గల పూర చెరువులో చేపలు పట్టుకుని అనుభవించు హక్కు లీజు 2023-24 సం॥ము నుండి 2025-26 సం॥ము వరకు (మూడు సంవత్సరాల కాలము) ది:26-06-2023వ తేది మధ్యాహ్నం 03-00 గం.లకు గరికపర్రు గ్రామ పంచాయతీ కార్యాలయము వద్ద శ్రీ పంచాయతీల విస్తరణాధికారి (PR & RD), తోట్లవల్లూరు మరియు గరికపర్రు గ్రామ సర్పంచ్ వారి సమక్షములో పంచాయతీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును. బహిరంగ వేలములో పాల్గొనదలచిన వారు ధరావత్తు రూ.25,000/-లు చెల్లించి పాటలో పాల్గొనవలెను. ధరావత్తు చెల్లించని వారిని వేలమునకు అనుమతించరు. వేలము షరతులు, ఇతర విషయములు పంచాయతీ కార్యాలయము పని చేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

పాటలో పాల్గొనుటకు షరతులు :
1.పంచాయితీకి గతములో ఏ విధమయిన బకాయిలు వున్ననూ పాటలో పాల్గొనుటకు అనర్హులు
2.పాట ముగిసిన దరిమిలా 24 గం॥లలో మొదటి సం॥రపు మొదటి కిస్తీ చెల్లించవలెను.
3.పాట ముగిసిన 3 రోజుల లోపల పాట మొత్తమును సరిపడు సాల్వెన్సీ ధ్రువ పత్రం తహసీల్దార్ వారి నుండి పొంది పంచాయతీకి సమర్పించవలెను.
4.పాట ముగిసిన 3 రోజల లోపల రూ.100/- స్టాంపు పేపరుపై పాట షరతులు అగ్రిమెంట్ వ్రాసి రిజిస్టర్ చేసి యివ్వవలెను. రిజిస్టర్ కాబడని అగ్రిమెంట్ అంగీకరించబడదు. 5.అగ్రిమెంట్ వ్రాయించు వ్యక్తి యొక్క చిరునామా ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుటకు సక్రమముగా ఉండవలయును.

సం॥ బి.ఎస్.పూర్ణేశ్వరి, పంచాయతీ కార్యదర్శి,
గరికపర్రు గ్రామపంచాయతీ.

నూతన దంపతులకు ఎంఎల్ఎ ఆశీర్వాదం

ప్రజాశక్తి-పెదపారుపూడి

పెదపారుపూడి మండలంలోని వెంట్రప్రగడ గ్రామ ఎంపీటీసీ సభ్యులు జాజుల శ్రీనివాసరావు తనయుడు

నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

ఇటీవల వివాహం చేసుకున్న జాజుల శశికాంత్ దంపతులను పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ గురువారం ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. యలమర్రు గ్రామంలో వల్లూరి జాన్ మేస్త్రి తనయుడు వల్లూరి మురార్జీ వివాహ వేడుకల్లో గుడివాడ మాజీ శాసనసభ్యులు, ప్రస్తుత గుడివాడ నియోజకవర్గ ఇన్చార్జి రావి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అనేకమంది బంధువులు, మిత్రులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వరిగడ్డి లారీకి ప్రమాదం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

స్థానిక ప్రధాన సెంటర్లోలో గురువారం రాత్రి గడ్డి లారీకి విద్యుత్ తీగలు తగిలి మంటలు చెలరేగటంతో మంటలు చెలరేగాయి. గుడ్లవల్లేరు నుండి గుడివాడ వైపు వెళ్తున్న గడ్డి లారీకి బాగా ఎత్తుగా గడ్డి పేర్చటంతో వైఎస్సార్ బ్రిడ్జి సమీపంలో విద్యుత్ తీగలు తగిలి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అది గ్రహించిన స్థానికులు కేకలు పెట్టగ లారీ డ్రైవర్ గ్రహించి ఊరు బయట కు తీసుకుని వెళ్లి లారీని ఆపేశాడు. స్థానికులు గుడివాడ అగ్నిమాపక అధికారులకు సమాచారం ఫోన్ ద్వారా అందించారు. సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు.

ప్రమాదానికి గురైన లారీ

సచివాలయ స్థాయిలో రిజిస్ట్రేషన్ సేవలు : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

గ్రామాల్లో ప్రతి సచివాలయ స్థాయిలో రిజిస్ట్రేషన్ సేవలు అందించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె ఎస్ జవహర్ రెడ్డి గురువారం వెలగపూడి సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జగనన్నకు చెబుదాం, స్పందన, రీసర్వే, గృహ నిర్మాణం తదితర అంశాలపై సమీక్షించారు. కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ సిఎస్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని వివిధ అంశాల్లో జిల్లా ప్రగతి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలోనే ప్రతి సచివాలయం స్థాయిలో రిజిస్ట్రేషన్ సేవలు అందించుటకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు మొదటి దశ రీసర్వే పూర్తయిన గ్రామాల్లో ప్రతి సచివాలయ స్థాయిలో ట్రయల్ చర్యల్లో భాగంగా కనీసం ఒక రిజిస్ట్రేషన్ చేయటానికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ సిఎస్ కు వివరించారు. జిల్లాలో రి సర్వే ప్రగతికి సంబంధించి జిల్లాలో రెండో దశలో రి సర్వే చేపట్టిన గ్రామాల్లో ఇప్పటిదాకా 12 గ్రామాల్లో ఫైనల్ ఆర్ఓఆర్ పూర్తి కాగా, ఆగస్టు 31 నాటికి రెండో దశ అన్ని గ్రామాల్లో ఫైనల్ ఆర్ఓఆర్ పూర్తి చేయటం, సెప్టెంబర్ 30 నాటికి రీ సర్వే పూర్తి చేయడంతో పాటు స్టోన్ ప్లాంటేషన్, భూ హక్కు పత్రాల జారీ

పూర్తి చేయటానికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 387 గ్రామ సచివాలయం భవనాలు మంజూరు కాగా ఇప్పటిదాకా 171 పూర్తి, 378 ఆర్బీకే భవనాలు మంజూరు కాగా 100 పూర్తి, మంజూరైన 268 హెల్త్ క్లినిక్ భవనాలలో 67 పూర్తి కాగా, 53 బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు, 150 డిజిటల్ లైబ్రరీలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని 1344 పాఠశాలలో నూరు శాతం పాఠశాలల్లో తాగునీరు, విద్యుత్ సదుపాయం కల్పించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల గృహాలు నిర్మాణాలు పూర్తి చేయాలని లక్ష్యానికి గాను జిల్లా లక్ష్యం 19.043 కాగా ఇప్పటిదాకా 15,701 గృహాలు నిర్మాణాలు పూర్తిచేసి 82 శాతం సాధించామన్నారు. నిర్మాణాలు పూర్తయిన 99 శాతం గహాలకు తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించామన్నారు.

దిశ యాప్‌తో మహిళలకు రక్షణ : ఎస్పీ జాషువా

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

దేశంలో ఉన్న అన్ని ఎమర్జెన్సీ రెస్పాన్స్ మెకానిజమ్స్ లలో దిశా యాప్ అత్యంత వేగవంతం, సమర్థవంతమైనదని జిల్లా ఎస్పీ జి.జాషువా స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత కోసం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన దిశ యాప్ మెగా రిజిస్ట్రేషన్ స్పెషల్ డ్రైవ్‌ను జిల్లాలో రెండు రోజులు పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ దిశ యాప్ కేవలం మహిళలకే కాదు, ప్రజలందరికీ ఉపయోగకరమని

చెప్పారు. దిశ యాప్ ఫోనులో ఉంటే ఫోనుతో పాటు మీరు స్మార్ట్ అయిపోతారన్నారు. దిశ యాప్ మానిటరింగ్ కొరకు 24/7 ప్రత్యేక టీమ్స్ పనిచేస్తూ ఉంటాయని తెలిపారు. ఇప్పటికే దిశ యప్తో మహిళలపై జరిగబోయే లైంగిక దాడుల నుండి రిస్క్యూ చేయడం, మహిళాలపై జరిగే అనేక నేరాలను తగ్గించడం జరిగిందన్నారు. అనేకమంది మహిళలు తమ స్మార్ట్ ఫోన్లలో దిశ యాప్ ఇన్స్టాల్ చేసుకుని అత్యవసర, ఆపద సమయంలో ఉపయోగించి అనేక ఎ ే ం ా ల న ు అరికట్టామన్నారు. ఫోన్లో దిశ యాప్ ఉంటే ఎలాంటి జీతం చెల్లించకుండా ఉచితంగా పనిచేసే బాడీ గార్డ్స్ (పోలీస్ ఆఫీసర్స్) మీతో ఉన్నట్లే అని తెలిపారు. అత్యవసర సమయంలో మిమ్మల్ని గైడ్ చేసే సహాయకారిగా కూడా పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రధాన కార్యాలయాల్లో ప్రత్యేక దిశా యాప్ కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేసి 24/7 మానిటరింగ్ జరుగుతోందన్నారు.

నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలి : ఎఒ

ప్రజాశక్తి-ఘంటసాల

ఖరీఫ్ -2023 సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని మండల

ఎరువుల దుకాణంలో తనిఖీలు చేస్తున్న ఎఒ కె.మురళీకృష్ణ

వ్యవసాయాధికారి కె.మురళీకృష్ణ తెలిపారు. గురువారం ఘంటసాలలోని విత్తనాల షాపులను ఆయన తనిఖీచేశారు. ఈ తనిఖీలో భాగంగా ఘంటసాలలోని కోరమాండల్ షాపులో విత్తనాల లైసెన్సు, సరఫరాదారుల రశీదులు, నాణ్యతా ప్రమాణాలు, రిజిస్టర్లు, బిల్లు పుస్తకాలు, విత్తనాల ధరలు, నిల్వ పట్టిక తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా షాపు డీలర్‌కు విత్తనాలను ఎమ్మార్పీ ధరల కన్నా ఎక్కువకు ఎట్టి పరిస్థితుల్లో విక్రయించరాదన్నారు. అదే సమయంలో విత్తనాలు కొనుగోలు చేయటానికి వచ్చిన రైతులకు విత్తనాల కొనుగోలు తాలుకా తప్పనిసరిగా రశీదు తీసుకోవాలన్నారు.

పిన్నిబోయిన వెంకటేశ్వరరావుకు సిపిఎం నేతల ఘన నివాళి

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండలం ముస్తాబాదకు చెందిన సిపిఎం సీనియర్ నాయకుడు పిన్నిబోయిన వెంకటేశ్వరరావు భౌతిక

నివాళులర్పిస్తున్న ఆర్.రఘు, వై.నరసింహారావు తదితరులు

కాయానికి గురువారం అంతిమయాత్ర జరిగింది. తొలుత సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు, కళ్ళం వెంకటేశ్వరరావు, నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు, దాసే బాబు, కళ్ళం రాంబాబు, ఏసుదాసు, నాగలక్ష్మి తదితరులు వెంకటేశ్వరరావు భౌతికయంపై పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం గ్రామంలోని శ్మశాన వాటికలో అంత్యక్రియలు జరిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

ప్రపంచస్థాయికి విద్యార్థులు పోటీపడాలి : సింహాద్రి

విద్యార్థులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే సింహాద్రి రమేష్

ప్రజాశక్తి-అవనిగడ్డ

విద్యారంగాన్ని ప్రపంచ స్థాయిలో పోటీపడే విధంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంకల్పాన్ని విద్యార్థులు సాకారం చేయాలని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు సూచించారు. గురువారం అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నియోజకవర్గస్థాయి జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రమేష్‌బాబు మాట్లాడారు. ముఖ్యమంత్రి విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. అమ్మఒడి, నాడు-నేడు, వసతి దీవెన, విద్యా దీవెన, గోరుముద్ద లాంటి వినూత్నమైన కార్యక్రమాల ద్వారా విద్యార్థులను ఉన్నత చదువులు చదివే విధంగా ప్రోత్సహిస్తున్నారన్నారు. ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టడం ద్వారా ప్రపంచ స్థాయిలో మన విద్యార్థులు పోటీపడాలని ఆశయంతో ముందుకు సాగుతున్నారన్నారు. అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1000 మంది వరకు విద్యార్థులు చేరే అవకాశం ఉన్నందున పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులను నియమించాలని డిఇఒకు ఎమ్మెల్యే సూచించారు. సభకు అధ్యక్షత వహించిన డిఇఒ తహరా సుల్తానా మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించేందుకే ముఖ్యమంత్రి వినూత్నమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. రాష్ట్రంలోనే జిల్లా ఖ్యాతిని విద్యార్థులు చాటి చెప్పారన్నారు. అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాల జిల్లాలో పదో తరగతి పరీక్షల ఫలితాలో రాష్ట్రంలో మూడో స్థానంలోనూ, జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఉన్నతమైన మార్పులు సాధించిన విద్యార్థులను నియోజకవర్గ స్థాయిలో సన్మానించే కార్యక్రమాన్ని గురువారం నిర్వహిస్తుండగా రాష్ట్రస్థాయిలో ఈనెల 20వ తేదీన విజయవాడలో నిర్వహించనున్నట్లు చెప్పారు. అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన ఆకుల ప్రేమ సాయి పదో తరగతి ఫలితాలలో 592 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మూడో స్థానం సాధించగా ఇదే పాఠశాలలో చదువుతున్న భావిశెట్టి కావ్య శ్రీ 586 మార్కులతో జిల్లాలో ద్వితీయ స్థానం సాధించడంతోపాటు నియోజకవర్గంలో ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన మేడికొండ మౌన 578 మార్కులతో నియోజకవర్గ స్థాయిలో ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. విద్యార్థులకు మెమొంటోపాటుగా మెడళ్లు, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. నగదు పురస్కారాలు అందజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బైపీసీలో కే మౌనిక 1000 మార్కులకు 963, హెచ్ సి గ్రూపులో పి హరిత, సీఈసీలో హరిత, మరో బాలిక 893 మార్కులు సాధించి నియోజకవర్గ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచారు. ఒక్కొక్కరికి రూ.17 వేల చొప్పున నగదు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే విశ్వేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ జి దుర్గా రమేష్‌లను ఎమ్మెల్యే, డీఈవో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతి దేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, గ్రామ సర్పంచ్ గోరుముచ్చు ఉమా, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దిడ్ల కిరణ్, అవనిగడ్డ,కోడూరు,నాగాయలంక,మోపిదేవి, చల్లపల్లి ఎంఇఒలు ఎన్.శివశంకరరావు టివిఎం రామదాసు, రాజకుమార్ వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గుర్రం బసవయ్య, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ నలుకుర్తి పద్వీరాజ్ పాఠశాల, అభివద్ధి కమిటీ చైర్మన్ అమ్ముల మాధవి తదితరులు పాల్గొన్నారు.

55 సార్లు ఆర్‌కె రక్తదానం

గుడివాడ : అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసి ప్రాణాలు కాపాడి మానవత్వాన్ని చాటాలని జనసేన నాయకుడు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) అన్నారు. గురువారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిండు గర్భిణికి రక్తం అవసరం కావడంతో జనసేన నాయకుడు ఆర్‌కె రక్తదానం చేసి తల్లి బిడ్డ ప్రాణలను కాపాడారని ఆసుపత్రి వైదులు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్‌కె మాట్లాడుతూ తాను 55 సార్లు రక్తదానం చేశానన్నారు. జనసేన నాయకులు షేక్ మీరాషరీఫ్, నూనె అయ్యప్ప, దివిలి సురేష్, చరణ్‌తేజ్, ఘంటా అంజి, పందిళ్ళ శీను, చరణ్ పాల్గొన్నారు.

గుడివాడలో రక్తదానం చేస్తున్న రామకృష్ణ

శ్రీశ్రీకి ఘన నివాళి

ప్రజాశక్తి-తిరువూరు: తెలుగు సాహిత్యానికి చెరగని చిరునామా మహాకవి శ్రీశ్రీ అని పలువురు వక్తలు పేర్కొన్నారు. శ్రీశ్రీ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శ్రీశ్రీ వర్ధంతి గురువారం జరిగింది. ముందుగా శ్రీశ్రీ చిత్రపటానికి సుందరయ్య విజ్ఞాన కేంద్రం కన్వీనర్ కడిమి పాపారావు పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ శ్రీశ్రీ కవిత్వాన్ని కవిత్వమని హాస్యమాడే వారున్నారు కానీ కవిత్వంతో కూడా ప్రజలను ఉత్తేజపర్చి, ప్రజా సమస్యలపై దీర్ఘకాల పోరాటాలు చేయడానికి పురికొల్పిన అనేక మందిలో శ్రీశ్రీ ఒకరన్నారు. శ్రీశ్రీ అంటేనే ఒక సంచలనమని, అన్యాయాలను, అక్రమాలను నిర్భయంగా ప్రతి ఘటించే, ప్రశ్నించే ఒక గొంతుకని నిస్సందేహంగా చెప్ప వచ్చున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ అధ్యయన వేదిక కన్వీనర్ పంతంగి శ్రీనివాసరావు, ప్రజా సంఘాల నాయకులు పి.శోభన బాబు, ఎల్.గంగాధర్, వాణి రంగారావు, ఎస్వీ భద్రం, కె.వి.రత్నం తదితరులు పాల్గొన్నారు.

'ఆదిపురుష్' విజయవంతం కోరుతూ పూజలు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: విజయవాడ గాంధీనగర్ శైలజ థియేటర్‌లో ఆదిపురుష్ మూవీ విజయవంతం కావాలని థియేటర్ ఓనర్, ప్రభాస్ అభిమానులు శ్రీరామునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదిపురుష్ దర్శకుడు ఓంరౌత్ కోరిక మేరకు హనుమంతుని కోసం ప్రత్యేకంగా జె1 సీటును కేటాయించారు. ఆ సీట్‌లో ఎవరు కూర్చోకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో థియేటర్ యాజమాన్యం బాబీ, అమర్, విజయవాడ సిటీ వైడ్ ప్రభాస్ ఫాన్స్ అధ్యక్షులు మురళీకృష్ణంరాజు, జోగి శెట్టి సురేష్ పాల్గొన్నారు.

అనుమానాస్పదస్థితిలో యువతి మృతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని తోట బజారుకు చెందిన మోత్కూరి దేవి (18) ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఇంటి వద్ద ఉంటోంది. తల్లిదండ్రులు దేవిని ఓ విషయంలో మందలించారు. సాయంత్రం 6.30 గంటల సమయంలో తల్లి మరియమ్మ మున్సిపల్ ఆఫీసులో పని ముగించుకొని ఇంటికి వచ్చి చూడగా దేవి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని అనుమానాస్పదస్థితిలో మరణించింది. ఎస్ఐ బి.వి.రామారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభాకరరావు వర్ధంతి

ప్రజాశక్తి-వీరులపాడు : మండలంలోని జుజ్జూరు, చౌటపల్లి పలు గ్రామాల్లో మాజీ శాసనసభ్యులు తంగిరాల ప్రభాకరరావు వర్ధంతి కార్యక్రమం టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జుజ్జూరు గ్రామంలో తంగిరాల ప్రభాకర్‌రావు విగ్రహానికి టిడిపి మండల అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, జిల్లా రైతు సంఘం నాయకులు చీరాల భరత్‌రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, కోడెల కుటుంబరావు, సుధాకర్, మంద స్వామి, షేక్ జానీ, మాదల కోటయ్య పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: రానున్న రోజుల్లో పట్టణంలో ఎక్కడా మట్టి రోడ్లు లేకుండా అన్ని వార్డ్ లో సిసి రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేస్తున్నామని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. పట్టణంలోని చెరువు బజార్ నందు 12 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు మరియు పైప్ లైన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సామినేని ఉదయభాను శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో భాగంగా అన్ని వార్డులలో మౌలిక సదుపాయాలు కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్లు తన్నీరు నాగేంద్ర, కోలగాని రాము పాల్గొన్నారు.

దిశ యాప్ మెగా స్పెషల్ డ్రైవ్

ప్రజాశక్తి-నందిగామ

మహిళలపై ఎవరైనా అసభ్యంగా మాట్లాడిన భౌతిక దాడులకు పాల్పడిన దిశ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని నందిగామ ఏసిపి జనార్ధన్ నాయుడు పేర్కొన్నారు. నందిగామ పట్టణంలో బుధవారం రాత్రి గాంధీ సెంటర్, రైతు పేట, చందర్లపాడు బస్టాండ్, పాత బస్టాండ్ ప్రాంతాల్లో మహిళల ఫోన్లలో దిశ యాప్ డౌన్లోడ్ కార్యక్రమం చేపట్టారు. ఏసిపి జనార్ధన్ నాయుడు స్వయంగా దగ్గరుండి మహిళల ఫోన్లో దిశ యాప్ డౌన్లోడ్ చేయించారు. ఏసీపీ జనార్ధన్ నాయుడు మాట్లాడుతూ దిశ యాప్ వలన కలిగే ప్రయోజనాలను వివరించిన ఎసిపి ఇది మహిళలకు చాలా ఉపయోగకరమైనదని, ఈ యాప్ వలన అనేకులు సకాలంలో ఆపదలనుండి రక్షింబడ్డారని తెలియపరిచారు. దిశ యాప్ డౌన్లోడ్ చేసుకోవడం వల్ల మహిళలకు కు రక్షణగా ఉంటుందని ఏదైనా ప్రమాదం పొంచి ఉంటే దిశ యాప్ ద్వారా మాకు సమాచారం వస్తుందని 10 నిమిషాల్లో పోలీసులు అక్కడికి చేరుకుంటారని ప్రమాదంలో ఉన్న మహిళలను రక్షిస్తారని ఆయన అన్నారు. రైతుపేట, గాంధీసెంటర్, పాతబస్టాండ్, రామన్నపేట బస్టాండ్ సెంటర్లలో ఈ అవగాహనా సదస్సులు నిర్వహించి, పెద్దసంఖ్యలో "దిశ యాప్" ను డౌన్ లోడ్ చేయించారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమం లో నందిగామ సిఐ హనీష్ ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ పాల్గొన్నారు.

ర్యాంపు ఏర్పాటుకు పరిశీలన

ప్రజాశక్తి-వన్‌టౌన్: దుర్గగుడి ఘాట్ రోడ్డు ఆంజనేయస్వామి గుడి వద్ద వాహనాల రద్దీని నివారించటానికి పెడిస్ట్రియల్ ర్యాంప్ ఏర్పాటుపై ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి గురువారం పరిశీలన చేశారు. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం దుర్గగుడి ఘాట్ రోడ్ నందు వాహనాల రద్దీని క్రమబద్ధీకరించుటకు గాను దేవస్థానం వారు తీసుకుంటున్న చర్యలలో భాగంగా ఘాట్ రోడ్ ఎంట్రన్స్ వద్ద కామధేను అమ్మవారి ఆలయం వెనుక భాగం నుండి ఘాట్ రోడ్ నందు ఆంజనేయ స్వామి వారి గుడి ప్రక్కన మెట్ల చివరి భాగంలో కలుపుటకు వీలుగా పెడిస్ట్రియన్ ర్యాంప్ ఏర్పాటుకు ఆలయ ఇంజినీర్ ఎల్.రమాదేవి మరియు సిబ్బందితో కలిసి పరిశీలించారు.

అండర్-19 బాలికల చదరంగం పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం కాంప్లెక్స్ మూడో అంతస్తులోని నలంద డిగ్రీ కాలేజ్‌లో లిటిల్ మాస్టర్ చెస్ అకాడమీ, ది విజయవాడ చెస్ అసోసియేట్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి అండర్-19 బాలికల ఫిడే రేటింగ్ చదరంగ పోటీలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి ఈ పోటీల ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా డెమొక్రటిక్ ఉమెన్ అసోసియేషన్ అడ్వైజర్ రాష్ట్ర కార్యదర్శి వి.రమాదేవి, ఫిల్మ్ సొసైటీ అధ్యక్షులు నారాయణరావు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదరంగంలో రాణించే బాలికలు చదువులోనూ అన్ని విషయాల్లోనూ చురుగ్గా

ఉంటారని, అన్నారు. ప్రతిరోజూ మనమందరం చదరంగం ఆడటం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఓర్పు, సహనంతో ఎదుర్కొని, విజయం సాధిస్తారని పేర్కొన్నారు. ఇటువంటి పోటీలకు ఆతిథ్యం ఇస్తున్న నలంద డిగ్రీ కాలేజ్ యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. ఈ పోటీలకు రాష్ట్ర మారు మూల ప్రాంతాల నుంచి సుమారుగా 60 మంది బాలికలు పాల్గొన్నారు. ఈ పోటీలు 18వ తేదీ వరకు నాలుగు రోజులు పాటు జరుగుతాయని ఈ పోటీలలో మొదటి నాలుగు స్థానాలలో నిలిచిన బాలికలను గుజరాత్ లో జరిగే జాతీయస్థాయి పోటీలకు రాష్ట్రం తరపున ప్రాథమిక ప్రాతినిధ్యం వహిస్తారని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండి అక్బర్ పాషా మందుల రాజీవ్ పేర్కొన్నారు.

అటెండర్ ఇంట్లో చోరీ

ప్రజాశక్తి-వత్సవాయి: ఓ అటెండర్ ఇంట్లో చోరీ జరిగిన సంఘటన మండలంలోని కన్నేవీడు గ్రామంలో గురువారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు గ్రామానికి చెందిన సైదా నాయక్ వేసవి కాలం కావడంతో రోజువారీగా మంచాలు ఆరు బయట వేసుకొని నిద్రిస్తున్నాడు. ఉదయం లేచి చూడగానే బీరువా తెరిచి ఉండి బట్టలు చిందరవందరగా పడి ఉన్నాయి. బీరువాలో ఉన్న 10 లక్షలు విలువ కలిగిన బంగారం, 50 వేల రూపాయలు నగదు కనిపించలేదు. వత్సవాయి ఎస్ఐ అభిమన్యు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎలక్ట్రిక్ వాహనాల పట్ల టివిఎస్ ఆసక్తి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన ద్విచక్ర వాహనాలు, మూడు చక్రాల తయారీదారు టీవీఎస్ మోటర్ కంపెనీ ఎలక్ట్రిక్ వాహనాల పట్ల ఆసక్తి కనపరుస్తుంది అని కంపెనీ ఉపాధ్యక్షులు మను సక్సేనా ఒక ప్రకటనలో తెలిపారు. దేశంలోని మొత్తం ఎలక్ట్రిక్ వాహనాల పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడానికి, తమ సంస్థ పనిచేస్తోంది అన్నారు. ఎలక్ట్రిక్ మొబిలిటీని వేగంగా స్వీకరించడానికి వారి కార్యక్రమాలకు మద్దతునివ్వాలనే టీవీఎస్ మోటర్ ప్రయత్నానికి అనుగుణంగా వివిధ కార్యక్రమాలను రూపొందిస్తుంది అని తెలిపారు. దేశంలో ఈవీ పరివర్తన కథనానికి టీవీఎస్ మోటర్ నాయకత్వం వహిస్తోందన్నారు. ఈ ఎలక్ట్రిఫికేషన్ ప్రయాణం తోడుగా టీవీఎస్ ఐక్యూబ్ గత ఆర్థిక సంవత్సరంలో తమ స్కూటర్ల శ్రేణిలో ఒక లక్ష యూనిట్ల విక్రయ మైలురాయిని నమోదు చేసిందని, ఇది సంతోషకరమైన కష్టమర్ల బలమైన కమ్యూనిటీకి నిదర్శనమని అన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-నందిగామ: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం నందిగామ మున్సిపల్ కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికులు ధర్నా నిర్వహించారు. మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పారిశుధ్య కార్మికుల పర్మినెంట్ చేసి, మున్సిపల్ ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, 010 పొద్దు ద్వారా జీతాలు చెల్లింపు చేయాలని, కార్మికులందరికీ సంక్షేమ పథకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సలికేటి నరేష్, సైదా,మాణిక్యం, పిచ్చయ్య, సతీష్ ,నాగరాజు, గోపి తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గురువారం కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి గౌస్ మియా మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి ఎలకమ్మ, బత్తుల గుణ, బుజ్జి, ఉప్పుతోళ్ల రమణ, కోట సమాధానం, వి రాంప్రసాద్, శేషు, ఎస్ రామనాథం తదితరుల పాల్గొన్నారు. ప్రజాశక్తి-తిరువూరు: తమ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు తిరువూరు నగర పంచాయతీ కార్యాలయం ముందు గురువారం ఆందోళన చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పారిశు ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఉద్యోగులకు ఈఎస్ఐ కార్డు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న ఐదు నెలల హెల్త్ అలవెన్స్, కార్మి కులందరికీ ఒకే చోట మస్టర్ విధానాన్ని కొనసాగించాలని, క్యాజువల్ లీవ్ లు అమలు చేయాలని, సిపిఎస్ రద్దు చేయాలని, పాత పెన్షన్ ఇవ్వాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు నాయకులు ఎస్.వి.భద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తిరువూరు అధ్యక్ష కార్యదర్శులు చాపలమడుగు నాగరాజు, మోదుగు సురేష్, ఉపాధ్యక్షురాలు రమణ, సామ్రాజ్యం, శ్రీను, నరసింహ హరిబాబు, నాగరాజు పాల్గొన్నారు. ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి మచ్చర్ పాయింట్ వద్ద మున్సిపల్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి యం మహేష్,

ఇబ్రహీంపట్నంలో...

జగ్గయ్యపేటలో...

కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు బి అప్పారావు కార్యదర్శి టి సూరిబాబు, నాయకులు దేవళ్ళు సురేష్, సింహాచలం, కృష్ణ, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు వీలక్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గాని లేదా క్రింది నెంబర్‌కు గాని సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణ సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.